# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 9 నవంబర్ 2025 | 16 పేజీలు




## అర్హులైన ప్రతీ ఒక్కరికీ
# సంక్షేమ పథకాలు అందాలి

9లో



## మహానగరం ఇంకా
# తేరుకోలే..



వరంగల్ బ్యూరో ప్రభాతవార్త : మెంథో తుఫానుతో నీట మునిగిన వరంగల్ మహానగరం రెండు వారాలు గడుస్తున్నా ఇంకనూ తేరుకోలేక పోతుంది. వాసనతో కూడిన వ్యర్థ పదర్థాల మధ్య మురుకి కూపంలో జన జీవనం మగ్గిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సహాయం సహకారాల కోసం లోతట్టు ప్రాంతం ఎదురు చూస్తోంది. నిత్యవసర వస్తువులు ఇంటి సామాగ్రి కోల్పోయి నిస్సహాయ స్థితిలో మోనం వహిస్తోంది. ఆపన్న హస్తం ఆదుకోలేక దిన దిన గండంలా రోజులు గడుపుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నీటమునిగిన కాలనీలకు అందని సహాయం.. పర్యటనలతోనే కాలం వెళ్ళదీస్తున్న అధికార యంత్రాంగం.. రివ్యూ మీటింగులకు ఆదేశాలకే పనికొస్తున్న ప్రజాప్రతినిధులు

మురికి కూపంలో గడుపుతున్న నగర ప్రజలు.. బిర్యానీ వాటార్ బాటిల్ల పంపిణీతోనే సరిపోతుందా.. సహాయం ఎదురు చూస్తున్న లోతట్టు ప్రాంత వాసులు

2లో

## తెలంగాణ జాగృతి
# జనం బాట

### సీఎం వీధి రౌడీ భాషను మార్చుకోవాలి
### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



2లో

హన్మకొండ టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమం లో భాగంగా హన్మకొండ కు చేరుకున్న కల్వకుంట్ల కవితకి ఫాతిమా నగర్ వద్ద జాగృతి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాలేజ్ యాజ మాన్యాల తాట, తోలు తీస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన వాళ్లపైన మీ వీరంగమా? మాట తప్పింది మీరు. అందుకే వాళ్లు కాలేజ్‌లు బంద్ చేశారు. వీధి రౌడీలు కూడా సిగ్గు పడేలా సీఎం గారు మాట్లాడారు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి.. కాలేజ్ యాజమాన్యాలను బెదిరిస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన.. కాలేజ్ యాజమా న్యాల తరఫున మేము పోరాడుతాం సీఎం గారు వీధి రౌడీ భాషను మార్చుకోవాలని సూచిస్తున్న అని అన్నారు.

# నాటుకోడి పులుసు కమ్మగా ఉంది..

## వండుకొని పండుగ చేసుకున్న మండలవాసులు..

2లో



ప్రభాత వార్త హసన్ పర్తి (ఎల్కతుర్తి ): మండలములోని ఇంద్రనగర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బాయి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఎనిమిది వందల నుండి వెయ్యి నాటు కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఉదయం పూట విడిచి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపినప్పటికీ ఆ కోళ్ల అరుపులను చూసి బాటసారులు వ్యవసాయదారులు నివ్వరపోయారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

### నిర్వాహకులకు సహకరించాలని రైతులకు సూచించిన కలెక్టర్ - మాల్యా తండాలో పంట పొలాల సందర్శన

పర్వతగిరి ప్రభాతవార్త

జిల్లాలోని పర్వతగిరి మండలం ఏనుగల్లు, మాల్యా తండా చౌటపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులు సహకరించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నూర్పుటి చేసిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.



16లో

# తెలంగాణ జాగృతి జనం బాట

## సీఎం వీధి రౌడీ భాషను మార్చుకోవాలి

## జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హన్మకొండ టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా హన్మకొండ కు చేరుకున్న కల్వకుంట్ల కవిత కి ఫాతిమా నగర్ వద్ద జాగృతి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాలేజ్ యాజమాన్యాల తాట, తోలు తీస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన వాళ్లపైన మీ వీరంగమా?మాట తప్పింది మీరు. అందుకే వాళ్లు కాలేజ్‌లు బంద్ చేశారు. వీధి రౌడీలు కూడా సిగ్గు పడేలా సీఎం గారు మాట్లాడారు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి.. కాలేజ్ యాజమాన్యాలను బెదిరిస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన.. కాలేజ్ యాజమాన్యాల తరఫున మేము పోరాడుతాంసీఎం గారు వీధి రౌడీ భాషను మార్చుకోవాలని సూచిస్తున్న అని అన్నారు. వరంగల్, హన్మకొండలో ఘన స్వాగతిమిచ్చినందుకు జాగృతి శ్రేణులకు ధన్యావాదాలు. మేము ఇక్కడకు రాగానే కాలేజ్ పిల్లలు మన వద్దకు వచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. నేను ఈ విషయానికి సంబంధించి కౌన్సిల్ లో గట్టిగా మాట్లాడితే సీఎం స్పందించారు. పాత బకాయిలతో పాటు ఈ ఏడాది బకాయిలు కూడా చెల్లిస్తామని చెప్పారు. కానీ నిన్న ప్రెస్ మీట్ లో వీధి రౌడీలు కూడా సిగ్గు పడే విధంగా మాట్లాడారు. కాలేజీల యాజమాన్యాల తోలు, తాట తీస్తారంట. ఎందుకు తోలు తీస్తారు సీఎం గారు? అంటూ ప్రశ్నించారు.ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ప్రభుత్వ కాలేజ్ లను మన ప్రాంతంలో పెట్టకపోతే వారే ఆ బాధ్యత తీసుకున్నారు. లోన్లు తీసుకొని, పైసా పైసా కూడా బెట్టి డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజ్ లు ఏర్పాటు చేశారు.తెలంగాణ విద్యార్థులకు విద్య అందించినందుకు వారి తాటా తీస్తారా?మీరు ఇచ్చిన మాట తప్పినందుకే కాదా? వాళ్లు కాలేజ్ లు బంద్ చేశారు. మేము కూడా సింబాలిక్ గా మాత్రమే బంద్ నిర్వహించాలని వారికి అప్పీల్ చేశాం. కాలేజ్ లు నడపలేని పరిస్థితి రావటంతోనే వారు బంద్ చేశారు. మీరు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తారు. కానీ కాలేజ్ యాజమాన్యాలకు ఎందుకు ఇవ్వటం లేదు. పైగా కాలేజ్ వాళ్ల మీద మీరు వీరంగం ప్రదర్శించారు. 18 వందల కాలేజ్ లు ఉంటే 2 కాలేజ్ ల పేర్లు చెప్పారు. వాళ్లు పర్మిషన్లు అడిగితే...నిబంధనలకు విరుద్దమైతే వారికి పర్మిషన్ ఇవ్వకండి. కానీ మిగతా వారంతా ఏం చేశారు. అక్కడి విద్యార్థులకు ఎందుకు అన్యాయం చేస్తారు?వాళ్లు కచ్చితంగా తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడ్డారు. మీరు మాట తప్పి...వాళ్లను బెదిరిస్తారా? నిన్న ప్రభుత్వం డబ్బులు చెల్లించాక వాళ్లు కాలేజ్ లను స్టార్ట్ చేశారు. ఐతే విద్యార్థులు నష్టపోకుండా వారికి చదువు చెప్పాలని కాలేజ్ యాజమాన్యాలను కోరుతున్నా. పిల్లల మీద వివక్ష వద్దని విజ్ఞప్తి చేస్తున్నా. అవసరమైతే మీ తరఫున మేము పోరాటం చేస్తాం. రెండు రోజుల పాటు హన్మకొండ, వరంగల్ జిల్లాలో పర్యటించనున్నాం. మొత్తం 5 నియోజకవర్గాల్లో తిరుగుతాం. ఇక్కడ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతాం. మరోసారి సీఎం కి వీధి రౌడీ భాషను మార్చుకోవాలని సూచిస్తున్నా అని అన్నారు.



# ఇంకనూ తేరుకోని మహానగరం

## నీటమునిగిన కాలనీలకు అందని సహాయం

## పర్యటనలతోనే కాలం వెళ్ళదీస్తున్న అధికార యంత్రాంగం

## రివ్యూ మీటింగులకు ఆదేశాలకే పనికొస్తున్న ప్రజాప్రతినిధులు

## ఇంకనూ మురికి కూపంలో గడుపుతున్న నగర ప్రజలు

## బిర్యానీ వాటార్ బాటిల్ల పంపిణీతోనే సరిపోతుందా

## సహాయక చర్యల కోసం ఎదురు చూస్తున్న లోతట్టు ప్రాంత వాసులు

**వరంగల్ బ్యూరో నవంబర్ 8 ప్రభాతవార్త :** మెంథో తుఫానుతో నీట మునిగిన వరంగల్ మహానగరం రెండు వారాలు గడుస్తున్నా ఇంకనూ తేరుకోలేక పోతుంది. వాసనతో కూడిన వ్యర్థ పదర్ధాల మధ్య మురుకి కూపంలో జన జీవనం మగ్గిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సహాయం సహకారాల కోసం లోతట్టు ప్రాంతం ఎదురు చూస్తోంది. నిత్యవసర వస్తువులు ఇంటి సామాగ్రి కోల్పోయి నిస్సహాయ స్థితిలో మౌనం వహిస్తోంది. ఆపన్న హస్తం ఆదుకోలేక దిన దిన గండంలా రోజులు గడుపుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిలో మునిగిన ఇంటిని పూట గడవలేని పరిస్థితిని జీర్ణించుకోలేక పోతున్నారు.

### సహాయక చర్యలు ఏవి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది యుద్ధప్రాది పథంగా తెల్లవార్లు సహాయక చర్యలు చేస్తూనే ఉన్నారు. నగరంలో రోజంతా అధికారులతో కలిసి పర్యటనలు చేస్తూ వరంగల్ మేయర్ ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ సంభందించిన అధికార యంత్రాంగంతో రివ్యూ మీటింగులు పెడుతూనే ఉన్నారు. అయినా రెండు వారాలుగా నీట మునిగిన నగరం స్వేచ్ఛ వాయువుతో ఊపిరి పీల్చుకోలేక పోతోంది. ఇటీవల కురిసిన వర్షాలతో నగరం అంచనాలకు మించి మునిగి పోయిందా లేక సహాయక చర్యలు లోపాలతో సకాలంలో అందించలేక పోతున్నారా అన్నది ప్రస్తుతం మహానగరాన్ని వేదిస్తున్న సమస్య.

### ఇంకెన్ని రోజులు

మహానగరంలో నీట మునిగిన కాలనీ వాసులు మురికి కూపం నుండి విముక్తికి ఇంకెన్ని రోజులు అని ఆవేదన చెందుతున్నారు. ఇంట్లో ఉన్నా నిత్యవసరం వస్తువులు పాడైపోయి దినసరి కూలీకి పోలేక నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. నాలాల్లో ఇండ్లల్లో పేరుకు పోయినా చెత్తను మురికిని వీలైనంత త్వరగా తొలగించాలని వేడుకుంటున్నారు. వర్షాలతో నష్ట పోయిన కుటుంబాలను సహాయక చర్యలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూయించాలని నగర వాసులు సామాజిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# ఒడిశా, చత్తీస్‌ఘడ్ రెడ్ కారిడార్ ముఖ్య నేత సునీల్, ఆయన భార్యతో పాటు మరో ఐదుగురు ఆయుదాలతో లొంగుబాటు..

## గరియాబంద్ డివిజన్‌లో.. పూర్తిస్థాయిలో మావోయిస్టుల ఏరివేత.. పోలీసుల చేతుల్లో దండకారణ్యం..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని 19రాష్ట్రాల పరిధిలో ఆపరేషన్ కగార్ పేరుతో 2024 జనవరి నుండి చేపట్టిన ఏరివేత కార్యక్రమంతో ఒక్కసారిగా ఒడిశా, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులోని దండకారణ్యాలలో మావోయిస్టుల కార్యకలాపాలు పోలీసు భద్రత బలగాల కుంబింగ్‌లతో దండకారణ్యాలు అతలాకుతలం కావడం అనేక ఎన్‌కౌంటర్‌లలో కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ దండకారణ్యానికి చెందిన ఎస్‌జెడ్‌సి సభ్యులు, నక్సలైట్ సభ్యులు ఇప్పటికి వందలాది మంది ఎదురు కాల్పుల్లో మృత్యువాత పడడంతో ఆ పార్టీ ఎదురుకోలేని దెబ్బతో చెల్లచెదురైపోయింది. మావోయిస్టు కేంద్ర నాయకత్వంలో ఏర్పడిన వర్గపోరు చిలికి చిలికి గాలివానగా మారి కేంద్ర మావోయిస్టు పార్టీ ఆయా రాష్ట్రాల మావోయిస్టు పార్టీలకు సమాచారం లేకుండానే కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవా రావు అలియాస్ ఆశన్న, బండి ప్రకాష్, చంద్రన్నలతో పాటు సుమారు మూడు వందల మందికి పైగా మావోయిస్టులు లొంగిపోవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. పార్టీలోని అగ్రనాయకత్వం వీళ్ల లొంగుబాట్లను తీవ్రంగా ఖండించినప్పటికి చత్తీస్‌ఘడ్ దండకారణ్యం నుండి లొంగుపాట్ల పరంపర ఇంక కొనసాగుతునే ఉంది. అందులో భాగంగానే శనివారం చత్తీస్‌ఘడ్ పోలీసుల ఎదుట ఒడిస్సా-చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను కలిపే రెడ్ కారిడర్ గరియాబంద్ ఏరియా బాధ్యుడైన సునీల్ అలియాస్ జగ్దార్ సింగ్, ఆయన భార్య అరినాతో పాటు ఐదుగురు మావోయిస్టులు చత్తీస్‌ఘడ్ పోలీస్ ఉన్నతాది.కారుల ముందు ఆయుదాలతో లొంగిపోవడం మావోయిస్టు వర్గాలను ఆవేదనకు గురిచేసింది. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం లొంగిపోయే మావో యిస్టులకు కల్పిస్తున్న పునరావాస కార్యక్రమాలు వారికి చేయుతని స్తుండడంతో సునీల్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏడుగురు సభ్యులు పోలీసులకు లొంగిపోవడంతో గరియాబంద్ జిల్లాలో మావోయిస్టుల కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకపోవడంతో ఆ ప్రాంతం పోలీసుల ఆదీనంలోకి వచ్చింది. సునీల్ 20సంవత్సరాల క్రితం హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రం జిల్లాలో తండాడ్ గ్రామానికి చెందిన సునీల్‌పై పార్టీలో 8లక్షల నగదు రివార్డు ఉంది. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో సునీల్ అనేక సంఘట నలలో చురుకుగా పాల్గొన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. గరియాబంద్- దమ్తారి-నువాపాడ డివిజన్ పరిధిలోని ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీలకు చెందిన ఏడుగురు మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోవడం విశేషం. వీరిలో ఉదంటి ఏరియా కమాండర్ సునీల్, అదే డివిజన్ కార్యదర్శి వ్యవహరించిన ఆయన భార్య ఆరినాలపై ఒక్కొక్కరిపై 8లక్షల రివార్డు వారివురికి అందజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు మొత్తం మందికి 37లక్షల నగదు రివార్డు అందజేసారు. హర్యానాలోని యమునా నగర్‌లో నిషేదిత మావోయిస్టు పార్టీ ఆర్గనైజేషన్ శివాలిక్ జనసం ఘర్ష్ మంచ్‌లో 2004లో మావోయిస్టు నెట్‌వర్క్‌లోని సునీల్ చేరినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ టీం ద్వారా ఢిల్లీలో కేంద్ర కమిటీ సభ్యులు లంక పాపిరెడ్డి, సుబ్రహ్మణ్యం వంటి సీనియర్ మావోయిస్టు సిద్దాంత కర్తలతో సునీల్‌కు పరిచయం ఏర్పడినట్లు పోలీసులు వెల్లడించారు. సునీల్ 2006, 2008లో రెండు సార్లు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపిన విడుదలైన తర్వాత సునీల్ యధావిధిగా తన కార్యకలాపాలను ప్రారంభించి ఒడిశా, చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో క్యాడర్‌ను బలోపేతం చేసినట్లు తెలిపారు. సునీల్ 2017లో మావోయిస్టు కార్యకలాపాలలో భాగంగా సినాపాలి ఎరియా కమిటీ సభ్యునిగా (ఎసిఎం)గా నియామకం అయిన తర్వాత సునీల్ గరియాబంధ్‌ను సందర్శించినప్పుడు మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ గణపతి, కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను, మరికొంత మంది అగ్రనాయకులతో దండకారణ్యంలో పనిచేసినట్లు పోలీసులు వెల్లడించారు. కుందంఘూరియా గ్రామంలో జరిగిన పోలీసుల ఎన్‌కౌంటర్ సునీల్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మావోయిస్టు అగ్రనేతలతో అనేక కీలకమైన సమవేశాలలో పాలుపంచుకున్న సునీల్ చత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోవడం ఆ పార్టీకి పెద్ద నష్టంగానే చెబుతున్నారు. 2001 నుండి 2025 సంవత్సరం ఆక్టోబర్ నాటికి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7826 మంది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోయినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఇంక లొంగుపాటు పర్వం 2026 మార్చి 31నాటికి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సిందే.



# నాటుకోడి పులుసు కమ్మగా ఉంది.....

## వండుకొని పండుగ చేసుకున్న మండలవాసులు.....

**ప్రభాత వార్త హసన్ పర్తి (ఎల్కతుర్తి ):** మండలములోని ఇంద్రనగర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బాయి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఎనిమిది వందల నుండి వెయ్యూ నాటు కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఉదయం పూట విడిచి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపినప్పటికీ ఆ కోళ్ల అరుపులను చూసి బాటసారు లు వ్యవసాయదారులు నివ్వరపోయి పట్టుకొని వెళ్లి వండుకొని తిన్నట్లు గ్రామస్తులు తెలిపినప్పటికీ ఈ విషయం పై స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆరా తీయగా ఇందిరానగర్ మోడల్ స్కూల్ పాఠశాల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు దాదాపు 900 కోళ్లను విడిచి వెళ్లినట్లు పేర్కొనగా ఆకులను ఆరోగ్యంగానే ఉన్నాయని వైద్యాధికారి దీపిక వైద్య పరీక్షలు చేయించి విషయాన్ని తెలిపినప్పటిక అకోల్లు ఆరోగ్యంగానే ఉన్నాయని వారు తెలుపగా కోడిపులుసును కమ్మగా ఉందని గ్రామస్తులు మండల వాసులు తెలియనప్పటికీ మిగతా కోళ్లను ఇష్టం వచ్చినట్లు పట్టుక వెళ్లి పండగ చేసుకుని వండుకొని తిని ఆరగించినట్లు రైతులు తెలియజేశారు ఏదేమైనా మండలవాసులు నాటుకోడిపులుసు కమ్మగా హాయిగా ఉందని అన్నాట్లు చెప్పుకొచ్చారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### హనుమకొండ ఏసీపీ నరసింహారావు

*నవంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఈనెల 10వ తేదీ నుండి జే.ఎన్.ఎస్ స్టేడియంలో అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న అభ్యర్థుల ఉద్దేశించి పలు సూచనలు ఏసిపి నరసింహారావు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి నరసింహారావు మాట్లాడుతూ ఇట్టి ఉద్యోగాల ఎంపిక ఆర్మీ రిక్రూట్మెంట్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో చాలా పారదర్శకంగా జరుగుతుంది. ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకునే దళారుల మాటలు విని మోసపోవద్దు అని, అటువంటివారు ఎవరైనా మీకు తెలిస్తే వెంటనే డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి తెలియజేయాలని కోరడం జరిగింది, ఈ నెల తేది 10 తారీకు నుండి 23 వరకు ఆర్మీ



రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతున్న సందర్భంగా ప్రతిరోజు జే.ఎన్.ఎస్ గ్రౌండ్లో వాకింగ్ మరియు ఇతర స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేసే వారికి లోపలికి అనుమతి ఉండదు, కావున పోలీసు వారికి సహకరించ వలసిందిగా హనుమకొండ ఏసిపి నరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.




# ఘనంగా సీఎం జన్మదిన వేడుక

*కొత్తగూడ, నవంబర్ 8, ప్రభాత వార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కొత్తగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య భారీ కేకు కట్ చేసారు. అనంతరం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వజ్జ సారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తెచ్చి అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరోగ్యాల ఆంటీలు అమలు పరుస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, డి సి సి ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, కర్ర జనార్దన్ రెడ్డి, గుమ్మడి సమ్మయ్య, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, రాజంసారంగం , వెలుదండి వేణు, బోడ ఈర్య , బోయినేని ప్రశాంత్ రెడ్డి, నోముల ప్రశాంత్, ఉపేంద్ర చారి, కందుల సందీప్, లక్షీ ్మనారాయణ మల్లెల లక్ష ్మణ్ , బుర్క నరేందర్, బిక్షపతి, కె దాసు ప్రసాద్ , కిరణ్, సురేష్, వెంకన్న, శ్రీను , రమేష్, కుమార్, పాణి, జితేందర్, వెంకన్న పాల్గొన్నారు.

# జనం బాట కార్యక్రమంలో వైబ్రేట్ అకాడమీ విద్యార్థులతో సరదాగా జాగృతి అధ్యక్షురాలు కవిత

*ప్రభాతవార్త సుబేదారి:*



జనం బాట కార్యక్రమంలో వైబ్రేట్ అకాడమీ విద్యార్థినిలతో సరదాగా చిట్ చాట్ లో జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.హనుమకొండ నక్కలగుట్ట లోని వైబ్రేట్ అకాడమీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి,విద్యార్థినిలు



పూలతో ఘనంగా కళాశాలకు ఆహ్వానించారు.అనంతరం జాగృతి అధ్యక్షురాలు కవిత వైబ్రేట్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులతో సరదాగా ముచ్చటించి వారి చదువుల పట్ల అడిగి తెలుసుకొని ఈ రోజులలో మహిళలు ప్రతి ఉద్యోగంలో ముందుండాలని చదువుల పట్ల అశ్రద్ధని వహించవద్దని ప్రపంచంలో మహిళలు మొదటి స్థానంలో ఉండాలని మహిలో మహిమాన్వితమైనది మహిళ,శక్తి స్వరూపిణి,ఓర్పు నేర్పు కూర్పు మార్పు లకు దర్పణం మహిళ,నవ్య దివ్య భవ్య సవ్య సమాజానికి పట్టుగొమ్మ ఆయువు పట్టు మహిళ అని విద్యార్థులు ఐఐటి నీట్ లతో ముందుండి ఐఏఎస్,గ్రూప్ 1,గ్రూప్ 2 రంగాల్లో ముందుండాలని జాగృతి అధ్యక్షురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో వైబ్రేట్ అకాడమీ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

### వ్యక్తి మృతి ఒకరి పరిస్థితి విషమం

### జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 8:*



ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన చిటమట రాజు మృతి చెందాడు. మృతిని సంబంధికులు తెలిపిన వివరాల ప్రకారం చిటమట రాజు మరియు విష్ణు అనే వ్యక్తి ఇద్దరూ పని నిమిత్తం ములు గుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరీ వెళుతుండగా తాడ్వాయి మండలంలోని అటవీ ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని



లారీ ఢీకొట్టడంతో చిటమట రాజు విష్ణుకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా రాజు మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతి చెందిన రాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు వారుతెలిపారు . రాజు జిసిసి డిపోకు చెందిన బియ్యంను హాస్టళ్లకు తన వాహనంలో తరలిస్తూ జీవనోపాధి పొందుతున్నట్లు వారు తెలిపారు .రాజు మృతితో ఆ కుటుంబం కుటుంబ పెద్దను కోల్పోయి కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. తీవ్ర గాయాలైనవిష్ణును మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు తరలించినట్లు సమాచారం. ప్రమాద ఘటనపైపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్రాక్టర్ బైక్ డీ ఒకరికి తీవ్ర గాయాలు

*కొత్తగూడ నవంబర్ 08 ప్రభాతవార్త :*



ట్రాక్టర్బైక్ ఢీ ఒకరికి తీవ్ర గాయాలపాలయిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. బైక్ నడుపుతున్న వ్యక్తి గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన కల్తీ విక్రమ్(25)తండ్రి రమేష్ వ్యక్తిగా గుర్తింపు.108 లో నర్సంపేట ఆసుపత్రికి తరలింపు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. ఎస్ఐ రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ నూతన సంఘం ఆవిర్భావం

*నవంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సంక్షేమం వృత్తిపరమైన స్థిరత్వం మరియు సమానత్వాన్ని సాధించే లక్ష ్యంతో (టీజీ టీమ్స్) తెలంగాణ గవర్నమెంట్ టీచర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మోడల్ స్కూల్స్ అనే నూతన సంఘం శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా ఆర్భవించింది. తెలంగాణ మోడల్ స్కూల్స్ ను ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయడం మరియు 010 హెడ్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా ప్రభుత్వ చెల్లించండి విధానాన్ని అమలు చేయడం అనేది సంఘం ప్రధాన లక్షణాలు. కార్తీకమాస శుభదినాన ఓరుగల్లు కీర్తి శిఖరమైన వేయి స్తంభాల గుడి శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా ప్రారంభమైంది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంక్షేమం కోసం దేవుని అనుగ్రహం కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక పత్రిక సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన సంఘం ఏర్పాటు మోడల్ స్కూల్స్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలంగాణ విద్య వ్యవస్థకు మోడల్ స్కూల్స్ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల సేవా నిబంధనలు ఇంకా సమగ్రగానే ఉన్నాయని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులను సాధారణ పాఠశాల ఉపాధ్యాయులతో సమానంగా గుర్తించి మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దుచేసి స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయడం అత్యవసరమని, 010 అమలు అనేది మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలికంగా నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. సంఘం ప్రధాన లక్షణాలు 010 ద్వారా వేతనాలు చెల్లించాలి, మోడల్ స్కూల్స్ని పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు గెజిటెడ్ హోదా కల్పించాలి, మరియు తదుపరి పదోన్నతులకు అవకాశం కల్పించాలి. ఖాళీగా ఉన్న పోస్టులలో పిజిటిలకు ప్రిన్సిపల్ గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి మిగిలిన కాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలి. మోడల్ స్కూల్స్ ప్రారంభించిన ఈ 12 సంవత్సరాల కాలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 40 మందికి పైగా మరణించడం జరిగింది, ఆ కుటుంబాలకు ఇప్పటివరకు కారుణ్య నియమాకాలు చేపట్టలేదు, వారి కుటుంబాలకు డెత్ గ్రాడ్యుటి, ఫ్యామిలీ పెన్షన్ బట్టి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వలేదు, వెంటనే ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలి. పరిపాలన సౌలభ్యం కొరకు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులను దశలవారీగా నియమించడం జరిగింది. రెండో దశలో నియమించబడిన ఉపాధ్యాయులు పిఆర్సి ఫిట్మెంట్ కోల్పోయారు, గౌరవ హైకోర్టు ఆదేశాల అనుసారంగా వారికి నోషనల్ బెనిఫిట్ కల్పించాలి. హవేర్లి బెస్ట్ టీచర్స్ మరియు ఒకేషనల్ టీచర్స్ వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలి. ఈ లక్ష్యాలతో నూతన సంఘం టీజీ టీమ్స్ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వృత్తిపరమైన హక్కులు, స్థిరమైన వేతనం విధానం, మరియు సంక్షేమ కార్యక్రమాల సాధన కొరకు సమన్వయంతో పనిచేయుచున్నట్లు తెలిపారు.



కాటారం వార్త

# కాళేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రత్యేక పూజలు దీపారాధన చేసిన భక్తులు**

**నది హారతి నిర్వహించిన అర్చకులు**

**ఆలయానికి రూ. 4.80.300 ఆదాయం**

మహాదేవపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రెండవ శనివారం సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ముందుగా గోదావరి నది పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు పూజలు చేసి అరటి దోప్పల్లో దీపాలను వదిలారు. అనంతరం ముక్తీశ్వర స్వామి వారి గర్భాలయంలో అభిషేక పూజలు, శ్రీ



శుభానందదేవి పార్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షి ణలు చేసి ముగ్గులు వేసి లక్ష వత్తులు వెలిగించారు. శనివారం కావడంతో నవగ్రహాల వద్ద శని పూజలు అధికంగా నిర్వహించారు. సరస్వతి ఘాటులో ఏర్పాటుచేసిన హారతి వేదిక వద్ద ఆలయ అర్చకులు పంచ హారతిని నిర్వహించారు. వివిధ పూజలు, లడ్డు ప్రసాదాల ద్వారా ఆలయానికి 4.80.300/ ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గం తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్ లో సీనియర్ జర్నలిస్ట్ మద్ది లక్ష్మీ ్మ నరసింహామూర్తి పుత్రిక నిఖిత – సాయి సంతోష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదించ చేశారు. వారి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, శ్రీ లక్ష్మీ ్మ చౌదరి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యు బై17 ఇయర్స్ హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైనా కాటారం గురుకులం క్రీడాకారులు

కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త



మహబూబ్ నగర్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి యు/17 ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారులు ఎం.చంటి, బి. అజయ్ మహబూబ్ నగర్ లో ఈనెల 7 నుండి 9 వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు వరంగల్ ఎస్ జీఎఫ్ ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి జైపాల్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పేట సంఘం ప్రెసిడెంట్ శిరంగి రమేష్, పీడీ మహేందర్, పీ ఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హార్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కరాటే మాస్టర్‌కు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:




ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ మాస్టర్ భూపల్లి మొగిలిని సన్మానిం చారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ సందర్భంగా చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న సినీ నటుడు సుమన్ కరాటే మాస్టర్ భూపల్లి మొగిలికి శాలువా కప్పి, మెమొంటోను అందించి సన్మానించారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న చేస్తున్న కృషి మాస్టర్ భూపల్లి మొగిలిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఉన్నారు.

## ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడికి శంకుస్థాపన

కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని కాటారంలోని ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కమిటీ హాల్ ఆవరణలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కుల సంఘం పెద్దలు, వివిధ గ్రామాల నుంచి, మండలాల నుంచి జిల్లా నాయకులు హాజరయ్యారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ముదిరాజ్ కుల సంఘం కుటుంబ సభ్యులందరూ, అదేవిధంగా పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షులు ఒలపు రాజబాబు, నాయిని శ్రీనివాస్, జోడు శ్రీనివాస్, జియ్యరి మల్లేష్, బల్ల సమ్మయ్య, సిరిసిల్ల నరేష్ , బొంతల సంతోష్, జోడు సత్యనారాయణ, అట్టెం పోచయ్య, గాడిచర్ల హరీష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పోతారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తా రం మండలంలోని పోతారం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నిక ఇన్‌చార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నెత్తెట్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా ఇట్టం రమేష్, ప్రధానకార్యదర్శిగా తమ్మిశెట్టి రాజు, కార్యదర్శిగా గోనేల సంతోష్, కోశాధికారిగా పులిగంటి వరప్రసాద్, అధికార ప్రతినిధిగా బత్తుల శంకర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా జంగపెల్లి రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా గుజ్జుల కార్తీక్, బత్తుల అభిలాష్, కట్ల హరీష్, నెత్తెట్ల సుధాకర్, శనిగరపు శ్రీకాంత్, బండ బాలాజీ, చల్ల సంతోష్, కట్ల పవన్, ముష్కె రామకృష్ణ, ఉప్పు నవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, సీనియర్ నాయకులు చెలుకల జీతేందర్, బండ సమ్మయ్య, నెత్తెట్ల కొమురయ్య, బత్తుల రాజయ్య, చెలుకల ఓదెలు, నర్ర రాజేష్, జంగిటి తిరుపతి, చెలుకుల కిషన్, చెలుకల నరేందర్, వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు నరేష్, అనిల్, కుమార్, రమేష్, ఒల్లేపు కుమార్, ఉప్పు కుమార్, శ్రావణ్ తదితరులున్నారు.

## విద్యార్థులకు ప్యాడ్ పెన్నుల పంపిణీ

పర్వతగిరి, నవంబర్ 8, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పర్వతగిరి కస్తూర్బా హాస్టల్ లోని టెన్త్ క్లాస్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రజాపాలనలో తనదైన శైలి ప్రదర్శిస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడూ కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా ఫార్మ్ హౌస్ లకే పరిమితమైనటువంటి ముఖ్యమంత్రిని చూశాము. కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెం సుధాకర్, సర్వర్, కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, మహిళా నాయకురాలు సుల్తానా, కొమురయ్య, జంగ మల్లికార్జున్, బొట్ల కనకరాజు, జంగా సాంబయ్య, మనీ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నర్మిద, ఎంఆర్‌సీబీ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి

**మంథని సిఐ బి.రాజు**

**పాత నేరస్తులకు కౌన్సెలింగ్**

ముత్తారం, ప్రభాతవార్త:

వివిధ కేసుల్లో ఉన్న పాత నేరస్తులు మళ్లీ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని మంథని సిఐ బి.రాజు సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులకు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

# పేదల రాజ్యం కోసం ప్రాణాలు ఇచ్చిన వీరులను మరువద్దు

**నల్లబెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త**



భారతదేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ పీడనలేని పేదల రాజ్యం కోసం ప్రాణాలకు ఇచ్చిన వీరుల ను మరువద్దని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. నల్లబెల్లి మండలం మేడపల్లిలోని రాయల రమేష్, సంపత్ రావు, బాబురావుల స్తూపలపై జండాలు ఎత్తిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న దోపిడి, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా ఎంతో విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను వారి త్యాగాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా భారతదేశంలో వేలాది మంది తమ రక్త తర్పణలు చేసి ప్రజలకు విజయాలు సాధించి పెట్టారని కొనియాడారు. విప్లవం కావాలని పేదల రాజ్యము ఏర్పడాలని నిరుద్యోగం పేదరికం ఆకలి చావును వలసలు వివక్షత లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఇటీవల చూసిన భారీ వర్షాలతో పెద్ద ఎత్తున దెబ్బతిన్న రైతన్న ఆదుకోవడానికి ప్రభుత్వ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జాతీయ విపత్తు కింద పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనం అందక జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవకార్ల నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను చదును చేసుకొని ప్రజల అనుభవిస్తున్నారని అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు సింగరమైన కట్టయ్య కత్తుల కొమురయ్య, వెంకన్న, లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బీరయ్య

**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కడారి బీరయ్య ఎన్నికయ్యారు. గౌరవ కమిటీ సభ్యులు మురహరి రవి, అమ్మ రాజేష్, కడారి సాయిలు, సిద్ధన రమేష్, బాల్నే వెంకన్న, బండి బాలరాజు ఆద్వర్యంలో ఉత్సవ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ముస్కు ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పల్లకొండ తిరుపతి, నార్లపురం ఐలయ్య, కోశాధికారిగా బుర్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఊరుకొండ కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గుండెబోయిన బిక్షపతి, ముఖ్య సలహాదారుగా శీలం రాజు ఉన్నారు. అలాగే పాలకవర్గ సభ్యులుగా మరాఠి శ్రీనివాస్ మురారి, విజయ్ కలకోటి వీరభద్రయ్య, జన్ను స్వామి, మరాఠీ రాజు, కర్ధూరి రాజు, ఆముడగాని చేరాలు, సింగరమైన రాజు, పోతు వీరన్న, అమ్మ చిరంజీవి, మేడి రమేష్‌లు ఉన్నారు.

# గిరిజనుడిపై హత్యాయత్నం

**-జంగాలపల్లితండాలో ఘటన**

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



భూ వివాదంలో ఓ గిరిజనుడిపై హత్యాయత్నం జరిగిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. బాధితుని భార్య రోజ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని ముత్యాలమ్మతండ గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లితండాలో లకావత్‌పూల్‌సింగ్, భూక్యబాలుకు చెందిన వ్యవసాయ భూమి వద్ద హద్దురాళ్ల విషయంలో మూడు నెలల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఇట్టి గొడవను దృష్టిలో పెట్టుకొని శనివారం భూక్యబాలు, భూక్య పవన్, భూక్య సుధీర్, భూక్యలక్ష్మి, దరావత్ కిషన్‌లు గొడ్డలి, కర్రలతో నాభర్తపై దాడి చేసి విపరీతంగా కొట్టారని గొడ్డలితో నరికారని తెలిపారు. నాభర్తను చంపడానికి యత్నించారని వీరి వల్ల తన భర్తకు ప్రాణభయం ఉన్నందున వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైద్య,ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**





రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలు తప్పవని తెలంగాణ యూనైటెడ్ వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ హెచ్చరించారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దశాబ్ధాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలను పెంచాలని అన్నారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పనిభారం తగ్గించాలని, రాతపరీక్ష పూర్తి అయి పెండింగ్‌లో ఉన్న 2246ఏఎన్ఎం ఉద్యోగాలు, 2300నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలు, 1284ఎల్.టి, 735ఫార్మసిస్ట్ తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఈ నెల 18న రాష్ట్ర మహాసభ సంగారెడ్డిలో ఉంటుందని ఉద్యోగులందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సుధాకర్, కిషన్, రాజు, రాజమౌళి తదితరులు మాట్లాడారు. అరుణ, జ్యోతి, వసంత, రాజశ్రీ, శివరాణి, సమ్మక్క, కమల, ఈశ్వరమ్మ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా డి.జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ రవీందర్, ఉపాధ్యక్షులుగా విజయ, సరిత, నసీమా, ప్రచార కార్యదర్శిగా వెంకన్న, కార్యదర్శులుగా నాగలక్ష్మి, నీలమ్మ, వీరలక్ష్మి, కోశాధికారిగా సువర్ణ, కార్యవర్గ సభ్యులుగా ప్రేమలత, సునిత తదితరులు పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

**నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త**



నెక్కొండ మండలంలోని బంజర్ పల్లి వాగ్య నాయక్ తండా కాంగ్రెస్ నాయకుడు భూక్యా చిట్టి బాబుకి ఇటీవల కాలు కి ప్రమాదవశత్తు గాయం కాగా శనివారం వారి ఇంటి కి వెళ్లి ఆర్నోగ్య పరిస్థితిని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తెలుసుకొని పరామర్శించారు. వారి వెంట నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండలఅధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, బండారుపెల్లి శ్రీనివాస్ రావు, లావుడ్యా రమేష్, భూక్యా వెంకన్న, బోడ అనిల్, బోడ శ్రీరామ్, భూక్యా తిరునల్, గుగులోత్ రవి, లావుడ్య జవహర్‌లాల్, భూక్యా రవి, భూక్యా రమేష్, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

**దుగ్గొండి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని గుడ్డెల్లుగులపల్లి గ్రామానికి చెందిన చెల్పూరి గణేష్ ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించి మృతుడి తల్లిదండ్రులు చెల్పూరి అశోక్, మంజులకు రూ.10వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ ఎంపిపి బూర్గు రవీందర్, నాయకులు కూరతోట సురేష్, జంగిలి నగేష్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి రవి, డ్యాగం శావాజీ, ఎర్ర యాదిరెడ్డి, శంకేషి రమేష్, కానుగుల కుమారస్వామి, శంకేషి రాజ్‌కుమార్, బండారి ప్రకాష్, జంగిలి రమేష్, సుధాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి

**ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు పేరు పెట్టాలి**

**కేసముద్రం 8 నవంబర్ ప్రభాతవార్త...**

ఎం సి పి ఐ యు పార్టీ డిమాండ్ కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 19వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి అని కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ మహనీయుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చరిత్ర ఈ భూమి ఉన్నంతవరకు ఉంటుందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను కనుమరుగు చేయాలనుకోవడం సమంజసం కాదని ఆయన అన్నారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఉన్నతమైన కుటుంబంలో జన్మించినప్పటికీ వెట్టి చాకిరి, బండ్ల ముందు పరిగెత్తే బడుగు జీవుల కొరకు తన జీవితాన్ని ధారబోసిన అగ్ని కణం భీమ్ రెడ్డి అని ఆయన అన్నారు. స్వాతంత్ర పోరాట యోధుడు తెలంగాణ సాయుధ పోరాట మొదలు నుండి చివరి వరకు వెనుదిరిగని వీరుడు ఆయనే భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ కౌలు చేసుకుంటున్న పొలం ధాన్యాన్ని ఇసునూరి దొర భూస్వామి గుండాలు ఐలమ్మ పొలం ధాన్యాన్ని అక్రమంగా తీసుకుపోతుంటే భీమ్ రెడ్డి, ఓంకార్ దళం అడ్డుకొని ధాన్యం బస్తా తన భుజం మీద పెట్టుకొని ఇంటికి చేర్చిన ధైర్యశాలి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. తెలంగాణ భూస్వాములు, కాసిం రాజ్వీ రజాకార్లు నవాబ్ సైన్యాలు ప్రజలపై చేస్తున్న ఆగడాలను ఎదిరించిన మహనీయుడని అన్నారు .భీమ్ రెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు లేక కరువు ప్రాంతంగా మారిన దృశ్యాలను పార్లమెంటులో శాసనసభల్లో ప్రభుత్వాలని నిలదీసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రెండో దశ ఎస్సారెస్పీ కాలువ ద్వారా తాగునీరు, సాగునీరు అందించాలని పోరాటం చేసి సాధించిన నాయకుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి. రెండో దశ కాలువ ద్వారా నాలుగు లక్షల 35 వేల ఎకరాల భూమికి సాగునీరు అందే విధంగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేత శంకుస్థాపన మైలారం వద్ద ప్రారంభోత్సవం చేయించిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితము ఈరోజు కరువు కాటకాలు లేని రాష్ట్రంగా రైతుల బాగు కొరకు కృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు. ఏ పోరాటం చేయని రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్సారెస్పీకి ఎట్లా పెడతారు. చరిత్రను కనుమరుగు చేయాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనమై మిగిలిపోతారని అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకొని ఇప్పటికైనా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరుతో ఇచ్చిన జీవోను క్యాబినెట్ ఉపసంహరించాలని డిమాండ్ చేసినారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రెండో దశ పేరు పెట్టాలి. సూర్యాపేట జిల్లాకు బిమిరెడ్డి సూర్యాపేట జిల్లాగా మార్చాలి. హైదరాబాదు నడి ఒడ్డున ట్యాంక్ బండ్ వద్ద భీమ్ రెడ్డి విజ్ఞాన భవనాన్ని, భీమ్ రెడ్డి శృతి వనాన్ని నిర్మించాలని డిమాండ్ చేసినారు. ఈనాటి పాల్గొన్నారు .ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుల్లోజు రామ్మోహన్ చారి, ఏఐసిటియు కార్మిక సంఘం నాయకులు నేరడ వీరస్వామి, దుగ్గిరాల వెంకన్న, పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు



ప్రభాత వార్త వెంకటాపురం.

తెలంగాణ ప్రజల కోసమే నిత్యం శ్రమిస్తున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(56)వ జన్మదిన వేడుకలను వెంకటాపురం మండల కేంద్రంలోని రోడ్డు భవనాల విశ్రాంతి భవనం యందు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ మాట్లాడారు.ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భముగా కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ ర్యాలీ, బాణా సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే టిపిసిసి గా ఉన్న రేవంత్ రెడ్డి ని మాజీ సీఎం కెసిఆర్ అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేశారన్నారు. గత పదేండ్ల దొరల పాలన అవినీతి అక్రమాలను అంతమొందించి ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి కృషి ఎనలేనిదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ, ఉచిత కరెంటు, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, రెండు లక్షలు రుణమాఫీ, వరి క్వింటాకు 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఎస్సీ వర్గీకరణ, మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు,మహిళలకు ఆర్టీసీ బస్సులు, ఇందిరా మహిళా కాంటీన్లు, సోలార్ విద్యుత్ యూనిట్లు, హైడ్రా, ఈగల్, చెరువులు సుందరికరణ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, 30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్, 2లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు, 82 వేల ఉద్యోగ ఉపాధి కల్పన, ఫ్యూచర్ సిటీ, సాగు నీరు, త్రాగు నీరు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఇది కదా కాంగ్రెస్ ప్రజ పాలన సంక్షేమం అంటే జైయహో కాంగ్రెస్ పార్టీ, అని, కార్యకర్తలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం మోహన్ రావు,మన్యం సునీల్,చిడెం శివ,బాలసాని వేణు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17న ఛలో ఢిల్లీ

**దళిత ఆత్మగౌరవ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి.**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**



**నకిరేకల్ ప్రభాతవార్త. నవంబర్. 08** నకరికల్ లోని ఎన్ ఎస్ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎం. ఆర్ .పి. ఎస్. ఎం. ఎస్ .పి అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగిందిదేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థగా ఉన్న సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ కేసులు నమోదు చేయక పోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 17 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని , డిల్లీలో పెద్ద ఎత్తున దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, లీలీశి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ " సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నెల రోజుల కావస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిరక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే డిల్లీ పోలీసులు కేసు నమోదు చేయడంలో నిరక్ష్యం వహించారు. న్యాయవ్యవస్థ ,జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించు కుండా కుల వివక్షతను పక్షపాతాన్ని చూపాయి. అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నా ము.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిరక్ష్యం చేసినా సహించేది లేదు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 17 న ఛలో ఢిల్లీ " దళితుల ఆత్మగౌరవ ర్యాలీ" నిర్వ హిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మ గౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యకమంలో లీలిశిలీ, భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ లీలిశి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ లీలిశిలీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న లీలిశిలీ రాష్ట్ర నాయకులు లీలీశి జాతీయ, నాయకులు మాచర్ల సైదులు మాదిగ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ లీలీలీ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కములమ్మ లీలీశి నల్లగొండ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ మడుపు శ్రీనివాస్ మాదిగ మాచర్ల సుదర్శన్ వంగూరి ప్రసాద్ గాదె రాజు, కారుపాటి అంబేద్కర్ నకిరేకంటి వెంకటరత్నం బట్ట శ్రీను నల్ల స్వామి, బాకీ వెంకన్నపాల్గొన్నారు

# కన్నుల పండుగ శ్రీ సాయినాధుని వార్షికోత్సవాలు

**స్వామివారి పల్లకి సేవ.. ఊరేగింపు.. అన్నదాన కార్యక్రమం..**

**డిండి, నవంబర్ 8, ప్రభాతవార్త,** డిండి పట్టణములో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో త్రయోదశ వార్షికోత్స వాలను ఆలయ కమిటీ వారు కన్నుల పండుగగా నిర్వహించారు. పిలిస్తే పలికే దైవంగా భావించే శ్రీ సాయినాధుని వార్షికోత్స వాలను గత రెండు రోజులుగా వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ షిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ మరియు గోశాల కమిటీ అధ్యక్షులు పానుగంటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఆలంపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కాయితి పర్వతరెడ్డి ల ఆధ్వర్యం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. శనివారం రోజున తెల్లవారు జామున స్వామివారి నగర సంకీర్తన, కాకడ హారతి, మహాభిషేకం 108 కలశములతో, సంస్థాన్ హారతి, లక్ష్మిగణపతి హోమము, సకల దేవత ప్రీతి హోమము, అష్టలక్ష్మి హోమము నిర్వహించారు. శిరిడిసాయి కోలాట బృందం పిరట్వాన్పల్లి వారిచే కోలాట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సాయినాధుని ప్రసాద వితరణ, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ, మేళతాళములతో, మంగళ హారతి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి శ్రావణ్ కుమార్, వారి బృందంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ మరియు గోశాల కమిటీ అధ్యక్షులు పానుగంటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఆలంపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కాయితి పర్వత రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు యెలకుర్తి వేణుగోపాల్, యెలకుర్తి రమేష్, గడ్డమీది లక్ష్మయ్య, కాసం రామస్వామి, బయ్య మల్లయ్య, బికు మాండ్ల వెంకటేశ్వర్లు, మాదాసు రాములు, పోసుగోటి గోవర్ధన్ రావు,గాదె మనోహర్, జూలూరి వెంకటేశ్వర్లు, యెలకుర్తి జగన్, యెలకుర్తి మల్లేష్, కొత్త విజయ కుమార్, శ్రీ బాదమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీ గాదె రాజు పాల్గొన్నారు.

ములుగు వార్త

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..

ప్రభాత వార్త వాజేడు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను పేరూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగాసి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ అహర్నిశలు ప్రజల కోసం పాటుపడే రేవంత్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడ్డె సాయిబాబు, ఆత్మకూరు ప్రవీణ్, అరికెళ్ల వేణుబాబు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలులో నిబంధనలు ఎత్తివేయాలి

**రైతు సంఘం జిల్లా నాయకులు చిట్యాల రాజిరెడ్డి**

**కట్టంగూర్, నవంబర్ 8, ప్రభాతవార్త,** ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో నిబంధనలను ఎత్తివేసి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు చిట్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లాడారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలతో రైతులు తమ పత్తిని అమ్ముకోలేకపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ పై రైతులకు ఎలాంటి అవగాహన కల్పించలేదని దాంతో రైతులు కేంద్రాల వద్దకు పత్తి తీసుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఎకరాకు ఏడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన తొలగించి గతంలో మాదిరిగా కొనుగోలు చేయాలని కోరారు. తేమశాతంతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని అకాల వర్షాలతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తడిసి నల్లగా అయిన పత్తిని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు అదరూ ఏకమై జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు చిట్యాల రాజిరెడ్డి తెలిపారు.

## బోనస్ కోసం ట్రక్ షీట్ మిల్లులో ధాన్యం విక్రయం

**మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త** వరి ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కోసం ట్రక్ షీట్ రాయించిన ఇద్దరు రైతులు ధాన్యాన్ని పీఏ సీ ఎస్ కేంద్రానికి తరలించకుండా...ఓ రైస్ మిల్లులో విక్రయించిన విషయం శనివారం మిర్యాలగూడలో వెలుగుచూసింది. వివరాలు పరిశీలిస్తే....మిర్యాలగూడ, త్రిపురారం మండలాలకి చెందిన ఇద్దరు రైతులు తమ పొలంలో పండిన 741బస్తాలు(296 క్వింటాళ్ల) ధాన్యాన్ని మిర్యాల గూడలోని అవంతీపురం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించేందుకని సంబంధిత అధికారి వద్ద ట్రక్ షీట్ రాయించుకున్నారు. అయితే ఆ ధాన్యాన్ని పీ ఏ సీ ఎస్ కొనుగోలు కేంద్రానికి తరలించకుండా మిర్యాలగూడలోని శివ సాయి రైస్ మిల్లుకు తరలించారు. జిల్లాలో ఇప్పటి వరకు బీపీటీ ధాన్యాన్ని గింజకూడా కొనుగోలు చేయలేదని అధికారులు పేర్కొంటుండగా, అవంతీపురం కొనుగోలు కేంద్రంలో 296 క్వింటాళ్ల ధాన్యానికి ట్రక్ షీట్ రాయించి ధాన్యం తీసుకురాక పోవడంతో అధికారులు పట్టించు కోలేదు. తీరా ట్రక్ షీట్ పొందిన ఇద్దరు రైతులు ఆ ధాన్యం మిల్లుకు తరలించడం సమస్యగా మారింది. ప్రభుత్వం అందించే బోనస్ ను కాజేసేందుకే రైతులు ఇలా చేశారని ఆరోపణలు వస్తుండగా, ఈ విషయంపై వ్యవసాయ అధికారులు విచారణ సాగిస్తున్నారు.

# మంగపేట మండలంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మంగపేట నవంబర్8, ప్రభాతవార్త .**

మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డిసూచనల మేరకు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగపేట మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు తినిపించారు . సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకువచ్చి అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ఘనత రేవంత్ రెడ్డి కి చెందుతుందని వ్యవసాయం కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి రుణమాఫీ చేసి దేశంలోనే మార్గదర్శి గా నిలిచారని అన్నారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అన్ని రంగం లో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వడ్డీలేని రుణాలు ఉచిత బస్సు సౌకర్యం, వంట గ్యాస్ , గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు ఉచిత విద్యుత్ ను అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఘనఆరోగ్యశ్రీ పెంపు ఉచిత వైద్యం అందించారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు మన ప్రజా ప్రభుత్వం లో ఇచ్చారు ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించి కడుపు నిండా పౌష్టికాహారం తినాలని సంకల్పంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం అందించిన ఘనత వారికే చెందుతుంది అందుకే మన రాష్ట్రంలో



అనేక సంక్షేమ పథకాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి అందించి ప్రతి హృదయాల్లో ఉన్న రేవంత్ రెడ్డి అని కొనియాడారు.తెలంగాణ సీ ఎం. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కమలాపురం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు మిరియాల శైలజా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఆధ్వర్యం లో బాణసంచా కాల్చి. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు. జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి. బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు. సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు. యువజన నాయకులు బట్టర్ శెట్టి గౌతం కుమార్. ప్రధాన కార్యదర్శి మేడిపల్లి శశికుమార్. మహిళ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భాను. ప్రచార కార్యదర్శి కోల శివ. మహిళ ప్రజా కార్యదర్శి ఊరు అనిత. సీనియర్ నాయకులు పడమటింటి శ్రీను. అజ్మీర రాజు. భూక్య రవి. మిరియాల గోపాల రెడ్డి. మహిళ కార్యదర్శి ఇనుగల కవిత. ఆది రేణుక. మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సీ.ఎం.రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త .**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గణపాక సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ విచ్చేసి ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భముగా కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణా సంచాలు పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిపారు.ఈసందర్భంగా పెండెం శ్రీకాంత్ మాట్లాడుతూ, దొరల అవినీతిని అంతం చేసి, ప్రజా సంక్షేమానికి పట్టంకట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని కోరారు. అలాగే టి.పి.సి.సి.గా ఉన్న రేవంత్ రెడ్డి ని మాజీ సీఎం కెసిఆర్ గత అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేశారు. గత పదేండ్ల దొరల పాలన అవినీతి అక్రమాలను అంతమొందించి ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి ని అభినందించారు. రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమాలు ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీ, ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షలు రుణమాఫీ, వరి క్వింటాకు 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, 82 వేల ఉద్యోగ ఉపాధి కల్పన, ఫ్యూచర్ సిటీ, సాగు నీరు, త్రాగు నీరు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు,రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఇది కదా కాంగ్రెస్ ప్రజ పాలన సంక్షేమం అంటే జైయహో కాంగ్రెస్ పార్టీ, జయహో రేవంతన్న అంటూ నినాదాలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

## రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 8:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం స్థానిక ప్రభుత్వ సామాజిక వైద్య శాలలో రోగులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేసి ముఖ్యమంత్రిపై తమకున్న అభిమానాన్ని చాటారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలు రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని, నిత్యం ప్రజల కోసం శ్రమించే వ్యక్తి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలైన ఫ్రీ బస్సు,ఆరోగ్య శ్రీ,ఉచిత కరెంటు,500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షలు రుణమాఫీ,వరి క్వింటాకు 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఎస్సీ వర్గీకరణ,మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు, మహిళలకు ఆర్టీసీబస్సులు,ఇందిరా మహిళా కాంటీన్లు, సోలార్ విద్యుత్ యూనిట్లు,హైడ్రా, చెరువులు సుందరికరణ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, 30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్,2లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు, 82 వేల ఉద్యోగ ఉపాధి కల్పన,ఫ్యూచర్ సిటీ,సాగు నీరు,త్రాగు నీరు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, తదితర సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొని యాడారు. ఇది కదా కాంగ్రెస్ ప్రజ పాలన సంక్షేమం అంటే. జైయహో కాంగ్రెస్ పార్టీ..జయహో రేవంతన్న అంటూ నినాదాలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ చెన్నూరి బాలరాజు,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,మాజీ జడ్పీటీసీ !! జడ్పీకో ఆప్షన్ సభ్యురాలు ఎండీ వలియాభి సలీం, మాజీ జెడ్పిటిసి నామకరణ్ చంద్ గాంధీ, శివాలయం కమిటీ ఛైర్మన్ మడు గూరీ ప్రసాద్, వెలగందుల మాధవ్ , మధుబాబు, చేల వినయ్ కుమార్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ,మాజీ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నరేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ నాయకుడికి పరామర్శ

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం .

## మండల కాంగ్రెస్ నాయకులు.




**మంగపేట నవంబర్8, ప్రభాతవార్త.** పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసర అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ సూచన మేరకు మంగపేట మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్ చిన్న కుమారుడు ఏండీ. ఫెరోజ్ ఖాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు పరా మర్శించారు .వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ ఛైర్మన్ పూజారి సురేంద్రబాబు, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాదా మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు టీవీ హిదయతుల్లా, మండల సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, శానం సత్యం, మండల మైనారిటీ నాయకులు ఖలిం, రాజుపేట మాజీ సర్పంచ్ చందపట్ల శ్రీనివాస్, మంగపేట గ్రామపటి అధ్యక్షుడు హుస్సేన్, యూత్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ భూక్యా కుమార్, మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల సందడి.

**మంగపేట నవంబర్8, ప్రభాతవార్త.**





మంగపేట మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం లో శనివారం సేవకు రోజు కావటం, కార్తీక మాసం కావడంతో మల్లూరు ఆలయానికి భక్తుల పోటెత్తారు. హేమాచల క్షేత్రం భక్తులతో కిటకిట లాడింది. ప్రతీ శనివారం, ఆదివారం స్వామి వారికి తైలాభిషేకం పూజారులు నిర్వహిస్తారు. స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనమిస్తారు. భక్తులకు స్వామి వారి చరిత్ర భక్తులకు వివరించారు.

జనగామ వార్త



# జిల్లా వ్యాప్తంగా సీఎం జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లావ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రం తోపాటు బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, చిల్పూర్, లింగాల ఘనపూర్ ఇతర సీ ఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు వంగల కళ్యాణి,గాదేపాక రాంచందర్ , పి ఎ సి ఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు,వివిధ వార్డుల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నర్మేట మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ ్మనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండు పంపిణీ చేశారు. బచ్చన్నపేట మండలంలో పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. తరిగొప్పుల మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు వదలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రఘునాథపల్లి మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మారుజోడు

*రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60 వేల విలువైన చెక్కును మండలంలోని అశ్వ రావుపల్లి( వీరారెడ్డి తండా) గ్రామానికి చెందిన



గుగులోతు మమతకు చెక్కును శనివారం జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రేడ్డి, బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, పేర్నే రవి కురుమ, తురుగొండ స్వామి,గొరిగే రవి, లోనే శ్రవణ్, కడారి రవి, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు

*నర్మెట, నవంబర్ 8 ప్రభాతవార్త:*

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ ్మనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎస్. ఆర్ల అంజయ్య, ధరావత్ లక్షి ్మ, జిల్లా, మండల నాయకులు బాల్ సింగ్, పరశురాములు, గొట్టే రాజశేఖర్, వంగ భూపాల్ రెడ్డి, మంకెన మోహన్ రెడ్డి, శ్రీనివాస్, గోపగోని శ్రీధర్, బొల్లం నున్సావత్ రాజ్ కుమార్, రాజు, ముక్కెర రాజేష్, ఆంగోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

*బచ్చన్నపేట, నవంబర్ 8 ప్రభాతవార్త :*

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అవ్రాజ్ భాగ్యలక్షి ్మ, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లా సందీప్, గిద్దల రమేష్, రామీని మదన్మోహన్, చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు ,అంబాలా ఆగయ్య గౌడ్, వేముల బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, సిరిపాటి రామదాసు, ఇరుగు ప్రకాష్, భాస్కర్ రెడ్డి, దిడిగా రమేష్, మల్లేష్,దాసరం శ్రీనివాసరెడ్డి,నడిగొట్టు శ్రీకాంత్,నడిగొట్టు బిక్షపతి,మల్లేశం, నీల రమేష్, కొండ హరికృష్ణ ,కోక్కలకొండ బాబు, ఎద్దు నాగయ్య ,మల్గం శీను, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

*రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంతోపాటు మండల కేంద్రంలో వనిత టీ స్టాల్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామజికంగా ఎదగాలని, మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గొరిగె రవి, సీసీ లు ఎల్ల స్వామి, రినావతి, భాగ్యలక్షి ్మ, జీడి కంటి రేణుక, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తాం..

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

*జనగామ టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త:*

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జనగామ మార్కెట్ ని ప్రజా ప్రభుత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. శనివారం



మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో నూతన 5000 మెట్రిక్ టన్నుల గోదా నిర్మాణం తో పాటు మార్కెట్ యార్డ్ నందు సోలార్ లైటింగ్ ఏర్పాటు, లింగాలగణపురం , రఘునాథపల్లి మండలాల్లో మండలాల్లో ఉన్న 5000 మెట్రిక్ టన్నుల నా వాడు గోదాంలకు రోడ్ల నిర్మాణం చేపట్టడం గురించి అలాగే పెండింగ్లో ఉన్న పనుల ను తొందరగా పూర్తి చేస్తామని, సమావేశంలో తీర్మానాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న కార్మికుల కోసం సంఘం నాయకులు నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని లిఖితపూర్వకంగా రాసి అందించారు. కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు, డైరెక్టర్లు బన్సీ నాయక్, నామాల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, నరసింహారావు, మోహన్, కుమార్, రమేష్, సిద్దేష్, రవీందర్, ఏఎంసి సూపర్వైజర్ బొట్ల శ్రీనివాస్ హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా జోగిపర్తి ఉపేందర్

*నర్మెట, నవంబర్ 8 ప్రభాతవార్త :*



నర్మెట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జోగిపర్తి ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఎన్నికల నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా గొడిశాల శ్రీనివాస్, కోశాధికారిగా మిర్యాల గోపీచందర్, గౌరవధ్యక్షుడుగా మెతుకు సత్యనారాయణ, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పీఠం ప్రతిష్టాపన చేశారు. కార్యక్రమంలో సరాబు మధు, రామిని శివరాజు, రామిని రాజు, మెతుకు మధు తదితరులు హాజరయ్యారు.

# కేయూ జూడో మహిళ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయు, నవంబర్ 8 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జూడో మహిళల జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భోపాల్ లోని సేజ్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులకు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అభినందనలు తెలిపారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని సూచించారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఓ రాజమణి, డి.ఎం.హెచ్.ఓ డా.సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత, జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు

# వరంగల్ వార్త

# సామాజిక తెలంగాణ రేవంత్ రెడ్డితోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్..

## కాంగ్రెస్ మహిళా నాయకురాలు నారగోని స్వప్న

వరంగల్ సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త



దొరల గడీల్లో బందీ అయిన తెలంగాణకు రాష్ట్ర రేవంత్ రెడ్డి పోరాటంతోనే విముక్తి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, మహిళా నాయకురాలు నారగోని స్వప్న అన్నారు. శనివారం వరంగల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు భారీ కేక్ కట్ చేసి సంభారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేసి, కార్మికులకు దుప్పట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర కబంధ హస్తాల నుండి విముక్తి లభించిన తెలంగాణ దొరల గడీలో బందీ అయిందని దొరల గడీలను బద్దలు కొట్టిన ఘనత తెలంగాణ సి ఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని వెలమ దొరలు అధికారాన్ని చేజిక్కించుకుని నిలువెత్తు దోపిడి చేసారని ఆరోపించారు. తెలంగాణను లూటీ చేసి మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని తెలిపారు. ఈ క్రమంలో వెలమ దొరల దోపిడీ పాలనపై గలమెత్తిన పోరాట యోధుడు రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా నిలబడి, దోపిడి పాలనకు మోక్షం లభించేలా అన్ని వర్గాల వారిలో చైతన్యం కల్పించి బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి రాష్ట్రంలో ప్రజలకు ఆమోద యోగ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సంక్షేమమే లక్ష్యంగా అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పర్వతగిరి, నవంబర్ 8, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఏనుగల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సాహెల్(23) అనే వ్యక్తి గవిచర్లలో వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏనుగల్ గ్రామం వద్ద గుర్తు తెలియని భారీ వాహనం కారును డీకొట్టడంతో తీవ్ర గాయాలై మృతిచెందినట్లు మృతుని తండ్రి షేక్ యాకుబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పర్వతగిరి పోలీసులు తెలిపారు.

# ఏకశిలా లారీ యూనియన్ అడ్డాలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వరంగల్/గీసుగొండ నవంబర్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం గీసుకొండ మండలం కొనాయ్ మాకుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఓరుగల్లు లారీ యూనియన్, ఏకశిలా లారీ యూనియన్, సంగెం, గీసుకొండ లారీ ఓనర్ల యూనియన్ ఆర్ ఆర్ ఆర్ చింతలపెల్లి హమాలీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఓబీసీ సేవా దళ్ రాష్ట్ర నాయకులు గోదాసి చిన్న, జిల్లా ఫర్టిలైజర్ ప్రముఖ కాంట్రాక్టర్ భౌరిశెట్టి నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా నిలబడి, దోపిడి పాలనకు మోక్షం లభించేలా అన్ని వర్గాల వారిలో చైతన్యం కల్పించి బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఆమోద యోగ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అప్పుల ఊబిలోని తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గోరేమియా, గోదాసి వీరేశం, రాకేష్ సింగ్, రమేష్ పటేల్ హమాలీ యూనియన్ నాయకులు బొల్లబోయిన శ్రీనివాస్, గాలి చేరాలు, చెక్క హరికృష్ణ, నాగనబోయిన హరీష్, కృష్ణ , గడ్డం విజయ్, లారీ ఓనర్స్ శ్రీకాంత్ , అస్మాత్, తపస్సు, ఉస్మాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి నవంబర్ 8ప్రభాతవార్త:



మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూరులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగాకేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి జైపాల్ రెడ్డి చిట్కూరు రామచంద్రం బొల్లంపల్లి షెడిక్ మండల మహేందర్ గోపాల్ రావు ఘన బోయిన కొమురయ్య, పొన్నాల మురళి భాస్కర్ బాబు భాష సతీష్ ప్రశాంత్ నితిన్ సుశాంత్ చందు దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధి నిరోధక టీకాల సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్ సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభరిల్లకుండా నిరోధక టీకాల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. శనివారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ తిమ్మాపూర్ పరిధిలోని అల్లిపురంలో పర్యటించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను పరిశీలించారు. పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వరకు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి బిడ్డకు గర్భిణీ స్త్రీ కి వ్యాక్సినేషన్ షెడ్యూల్ ప్రకారం వాక్సినేషన్ చేయాలని ఆదేశించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని, అసంక్రమిత సంక్రమిత వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా జ్వర వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని ప్రతిరోజు చేసి రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆరోగ్య కార్యకర్త సీసీ నాగరాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు ఎన్నాళ్లు

## తెలంగాణ అంబేద్కర్ సంఘం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చె ప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త:

దేశంలో దళితులపై అగ్రకులాల దాడులు ఇంకెన్నాళ్లని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున ప్రెస్మీట్లో వారు మాట్లాడుతూ బోదాపూర్ దళితులు పెళ్లి ఊరేగింపులో అగ్రకులాలు అభ్యంతరం చేయడం అడ్డుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నాటు నుండి నేటి వరకు దళితుల పైన జరుగుతూనే ఉన్నాయని, అగ్ర అగ్రవర్ణ చెందిన వారు దళితులను ఇబ్బందులకు గురిచేస్తూ మా బతుకు బతుకుకుంటే సమాజంలో మేము కూడా ఉన్నత ఉద్యమం చేసుకొని సమాజంలో మాకంటూ గుర్తింపు తెచ్చుకునేందుకు కృషి చేస్తున్నామని అగ్రకులాలు అడ్డుకోవడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో సమానంగా బతికే స్వేచ్ఛ లేకుండా పోతుందని కేంద్ర సప్రభుత్వాలు కులంపై నేర్చుకో పడే కులాలను కించపరిచే దుండగులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకట్ స్వామి తెలంగాణ అంబేద్కర్ సంఘం కార్యదర్శి కండె సుధాకర్ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పెండ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి మాటూరి కవి

*భువనగిరి రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త*

: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి మాటూరు కవిత అన్నారు. ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పట్టణ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోఎన్ని చట్టాలు ఉన్నా మహిళల పై తీవ్రమైన దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయని అన్నారు. యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలరాస్తూ కుల దుహంకార హత్యలు దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలను అసభ్యంగా, అశ్లీలంగా క చిత్రీకరించడంతోపాటు, అందాల పోటీల పేరుతో మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారని,సమాజంలో స్త్రీలు బాలికల పైన



హింస అత్యాచారాలుపై కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు తీసుకురావాలని అన్నారు.హైదరాబాదులో జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిరేకార్ మోనిక, లావణ్య, విద్య, శారద, శైలజ, అస్మా బేగం లు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

భువనగిరి ఏరియా హాస్పిటల్‌లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, పోలిశెట్టి అనిల్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించారని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి అనేక ప్రజా హిత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, గుడి చైర్మన్ కుక్కదువు అశోక్, జంగిటి వినోద్, కంసాని వెంకటేష్, కట్కూమోజు ఉపేంద్ర చారి, హీరే కార్ రమేష్, చిన్నం శ్రీనివాస్, ఎండి ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

సిపిఎం డిమాండ్

*గుండాల నవంబర్ 8 ప్రభాతవార్త*

గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శనివారం నూనెగూడెం గ్రామంలో పాత పంచాయతీ భవన సమీపంలో ఉన్న శిలాఫలకం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్) కింద రూ.20 లక్షలు కేటాయించి, 2023 అక్టోబర్ 5న అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీత శంకుస్థాపన చేశార న్నా రు.అదే పనికి ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 2025 జనవరి 24న తిరిగి శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆయన విమర్శించారు.గ్రామాభివృద్ధిపై పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని ఆయన



మండిపడ్డారు. వెంటనే గుండాల మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నూనెగూడెం గ్రామాన్ని సందర్శించి పాత భవనాన్ని పరిశీలించి, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ్ణా పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నేవూరి మల్లారెడ్డి, గన్న మల్లారెడ్డి, అండెం పద్మారెడ్డి, రాంరెడ్డి, బిక్షంరెడ్డి, తొట్ల మారయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని సీఎం రేవంత్ రెడ్డికి పిండా ప్రధానం

*వలిగొండ, నవంబర్ 8 ప్రభాతవార్త*

> మూసీ అభివృద్ధి, భీమలింగేశ్వర ప్రాజెక్టులపై హామీలను నిలబెట్టుకోని సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఆగ్రహంవలిగొండ మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం

నది అభివృద్ధి, భీమలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, వంతెన ఎత్తు పెంపు వంటి ముఖ్యమైన హామీలను నిలబెట్టుకోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ విన్నితమైన శైలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామంలోని భీమలింగేశ్వర స్వామిని దర్శించుకొని, మూసీ నది ప్రక్షాళనకు, వంతెన ఎత్తు పెంపుకు, ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఏడాది గడిచినా ఒక్క పనీ ప్రారంభం కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ విమర్శించారు.ఈ నేపథ్యంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వలిగొండ ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేశారన్నారన్నా రు.

ఇప్పటికైనా భీమలింగేశ్వర స్వామికి ఇచ్చిన మాటను నెరవేర్చాలని, లేదంటే జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఇచ్చిన హామీ ఏ ఒక్కటైకూడా ఏడాది గడిచిపోతున్న ఏ ఒక్కహామీ అమలకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారునిరసన సందర్భంగా భీమలింగేశ్వర స్వామి వద్ద పాలాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డికి మూసి నది ఒడ్డున బిజెపి నేతలు పిండ ప్రదానం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో కొంత గందరగోళం నెలకొంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, కందుల తానేష గౌడ్, రామ నర్సు, మత్స్యగిరి, వివిధ మండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మహిళా కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయకులు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఈనెల 15న లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

*తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త*

కోర్టుల బారిన పడిన వారికి ఈనెల 15 తారీకు రోజున తుంగతుర్తి కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ ఉన్నది, కావున తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మీపైన ఉన్న కేసులను రాజి చేసుకోవాలని తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు ,భూమి పంచాయతీ లు, భార్య భర్తల పంచాయితీ,డ్రంకన్ డ్రైవ్ కేసులు, పిట్టి కేసులు రాజీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్ నవంబర్ ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్మారక భవన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పప్పు రాజు గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, భార్గవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*చౌటుప్పల్ , నవంబర్ 8ప్రభాతవార్త*



దాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యమును వేగవంతంగా కాంటాక్ట్ చేయాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం అయిన సందర్భంగా మిగిలిన ధాన్యమును వేగవంతంగా కాంటాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం యాదయ్య, సిసి నరసింహ, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కోశాధికారి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎదగాలి..

మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య



*మిర్యాలగూడ. నవంబర్ 8 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత గురుకులాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయి కి ఎదగాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య ఆకాంక్షి ంచారు. శనివారం బీసీ గురుకులాల జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై గురుకులాల సొసైటీ సీ ఎస్ డీ శ్రీనివాస్ తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల నిర్వాహకులకు విజేతలకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ ఉమా దేవి మాట్లాడుతూ విజేతలు ఈ నెల 11 నుంచి జరిగే జిల్లా స్థాయి పోటీలో ఆడాల్సి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ,ఏ ఎస్ ఐ రాములు, మాడ్గులపల్లి ఎస్ ఓ సునీత, పీడీలు శ్రీనివాసరావు,భాస్కర్, ప్రియదర్శిని, అరుణ, ఉపాధ్యాయులు రజిత,సునీత తదితరులు పాల్గొన్నారు.




# ముక్కోటి దేవతలకు నిలయం గోమాత

**-ఆలయ అర్చకులు సాయిశర్మ**

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

ముక్కోటి దేవతలకు నిలయం గోమాత అని గోవుల రక్షణ ప్రతి ఒక్కహిందువు బాధ్యతని ఆలయ అర్చకులు సాయిశర్మ, వీహెచ్‌పీ జిల్లా సహ్ కార్యదర్శి మల్యాల రవి అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని శివాంజనేయస్వామి దేవాలయంలో గోమాత పూజ చేశారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు సాయి శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి గో సంస్కృతి యొక్క స్వరూపమని, వివిధ పండుగలలో, గోవులను స్మరించుకుంటూ పూజిస్తామని, గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తామని, హిందువులందరం గో మాత ను ముక్కోటి దేవతల నిలయం గా పూజిస్తాము అని తెలియచేసారు. రక్షణ ప్రతి హిందువు బాధ్యత గోవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. ఆవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్యకేతు నాడి హానికరమైన రేడియేషన్‌ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుంది. ఈ సూర్యకేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది, సర్వ విషనాశకము. ఆవు పేడ న్యూక్లియర్ రేడియేషన్‌ను నాశనం చేస్తుంది.



ఆవు పేడ ఆల్ఫా, బీటా గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది సూర్యకేతువు నాడి సూర్యకిరణాల నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుంది, అది బంగారంగా ఉత్పత్తి అవుతుందన్నారు. ఆ బంగారం నేరుగా ఆవు పాలు, మూత్రంలో చేరుతుందని, అందుకే ఆవు పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయి. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుంది, ఇది క్యాన్సర్ ఇతర వ్యాధులను నివారిస్తుందన్నారు. ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుందని అందుకే భిగోమయే వసతే లక్ష్మీ ముఖి అంటారు. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు, దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్‌పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయని ఒక తులం (10 గ్రాములు) ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా ఒక టన్ను ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని, గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రియ వ్యవసాయం) ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా ఫలోపేతం చేసేది, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేది, పర్యావరణ పరిరక్షణకు ఒక గ్రాము దేశవాళీ ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందన్నారు. ఈ బాక్టీరియం పొలాల్లోని అనేక సూక్ష్మ క్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుందన్నారు. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు గో రక్షణ గో సేవ చేస్తూ మన సంస్కృతిని మన మనుగడని కాపడడం కోసం పాటు పడాలని గో హత్య నిర్మూలనకై ప్రతి ఒక్కరు పని చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నర్సంపేట అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, ఉపాధ్యక్షులు వీరన్న, సహ్ కార్యదర్శి రాజేందర్, సేవ ప్రముఖ్ రవి, బజరంగ్ దళ్ కన్వినర్ చరణ్, రాము, ఐలోని, రాందాస్, రాంచంధర్, శ్రవణ్, రవితేజ, విశ్వ, సాయిరాజ్, తదితర కార్యకర్తలు గో సేవకులు గో రక్షకులు ఈ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా స్థానిక మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదటి శ్రీనివాస్, లావుడ్యా



తిరుమల్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ తాల్లూరి నర్సింహా స్వామి, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్, గంధం సుధాకర్, కక్కెర్ల నాగయ్య, ఇదునూరి ప్రభాకర్, బత్తుల సుబ్బారెడ్డి, సంగని వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, దుర్గాల అశోక్, రామారావు రాముబానోత్ శ్రీకాంత్, లావుడ్య రమేష్, అప్పలరావు పెట్ మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, వడ్డే యాకంభ్రం, ఇటికెలా సంజీవ, బానోత్ బాలాజీ ,వడ్డే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలను వ్యాపార కేంద్రాలుగా మార్చేందుకే నూతన విద్యావిదానం

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

యూజిసి నూతన విధానాల వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోయి వ్యాపార కేంద్రాలుగా మారేలా ఉన్నాయని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అన్నారు. శనివారం పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను యూనివర్సిటీలు వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము కర్మ




సిద్ధాంతాన్ని భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. కర్ణాటకలో డార్విన్ పాఠ్యాంశాన్ని తీసేస్తున్నారని, శాస్త్రీయ విద్యా విధానం కలిగి ఉండవలసినటువంటి యూనివర్సిటీలు ఈరోజు మత కల్లోలాలకు కేంద్రంగా మారుస్తున్నారని ఆయన తెలిపారు. మనం అందరం విప్లవ విద్యార్థులు అయినటువంటి జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శాస్త్రీయమైన విద్య సాధనకై పోరాడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉన్నదన్నారు. కనీసం కరెంట్ లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని కోచడానికి బెంచ్ లు కూడా లేవని పాఠ్యాం శాలు బోధించ డానికి టీచర్స్ కూడా కరువ య్యారని పాఠశా లలో మరుగుదొడ్లు లేవని తక్షణమే రేవంత్ సర్కార్ మేల్కొని 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రతి యూనివర్సిటీల అభివృద్ధికికనీసం 500 కోట్లు అయినా కేటాయించాలని మూతబడిన స్కూలను తక్షణమే రీ ఓపెన్ చేయాలని ప్రవేట్ కార్పొరేట్ ఫీజ్ దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు కార్యకర్తలు సుభాష్ చంద్రబోస్, రాకేష్ చింటు, భస్కర్, చరణ్, వినయ్, ప్రశాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక గ్రామ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు కంది నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అలాగే బాణాసంచా పేల్చి కార్యకర్తలంతా ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్కల విజేందర్, గౌరవ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, దోని కమలమ్మ, కోల విజయ్, తోట రాము, ఆల్క, సంపత్, మాచర్ల ఎల్లగౌడ్, సంకటి చంద్రమౌళి, సిద్ద క్రాంతికుమార్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, వీరభద్రయ్య, మెంతుల రమేష్, సూత్రపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అందించారు మండలంలోని సూర్యాపేట తండా అమీనాబాద్ తండా గొల్లబామ తండా లకు చెందిన వాంకుడోతు సునీత దారవత్ గణేష్ దరవత్ హేముల అంగోతు హైమవతిఆనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 3 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి అట్టి చెక్కులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, భద్రు నాయక్, అమీనాబాద్ తండా గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్‌లు స్వామి నాయక్, బండి బాలరాజు, దరావత్ రాములు, రఘు, బీమా, రాములు, అయిత తిరుపతి, అబ్బి రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కపై సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మను చెక్కిన నర్సంపేట వాసి

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై అభిమానంతో నర్సంపేటకు చెందిన కుదురుపాక జగదీశ్వర్ చెక్కపై రేవంత్‌రెడ్డి బొమ్మను ఎంతో అందంగా చెక్కారు. పట్టణంలోని పాఖాల రోడ్డు ఇందిరమ్మ కాలనికి చెందిన జగదీశ్వర్ వారం రోజులు కష్టపడి రెండు అడుగుల ఎత్తు, ఒకటిన్నర అడుగుల వెడల్పుతో ఉన్న టేకు చెక్కను తీసుకొని దానిపై రేవంత్‌రెడ్డి బొమ్మను చెక్కారు. పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ బొమ్మను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహూకరించాలనే కోరిక ఉందని జగదీశ్వర్ తెలిపారు.

# రీజనల్ మీట్ పోటీలను ప్రారంభించిన జిఎం

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**



డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ (వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్) క్రీడలలో భాగంగా భూపాలపల్లి ఏరియా మరియు రామగుండం 3 లను కలుపుకొని రీజనల్ మీట్ బాస్కెట్ బాల్ మరియు లాన్ టెన్నిస్ పోటీలను శనివారం సింగరేణి కృష్ణ కాలనీ గ్రౌండ్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జియం మాట్లాడుతూ డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయి. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయి. నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు.మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం రవికుమార్ ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్ ,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల, నవంబర్ 8 ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు . శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద, మధ్యతరగతి ప్రజల కోసం తీసుకు వచ్చినన ఉజ్వల యోజన పథకాన్ని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరారు .కొత్త రేషన్ కార్డు మంజూరై గ్యాస్ కలెక్షన్ లేని వారు అర్హులన్నారు. దేశంలో ఉన్న మహిళలు వంట చేసుకునే సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని దానిని గమనించి ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశారని తెలిపారు.ఈ పథకం కొన్ని కోట్ల కుటుంబాలకు వరంగా మారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకాన్ని మళ్లీ మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులు కుటుంబంలోని వ్యక్తుల ఆధార్ కార్డు ,తెల్ల రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ,రెండు పాస్ ఫోటోలతో ,మీ దగ్గరలో ఉన్నటువంటి గ్యాస్ ఏజెన్సీ లో గాని గ్రామాల్లో ఉన్నటువంటి బిజెపి కార్యకర్తలను గాని సంప్రదించి ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందాలని వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## సింగరేణిలో అధికారుల రిలే నిరాహార దీక్షలు

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**



పెండింగ్ లో ఉన్న అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబరు ఒకటి నుండి వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి విభాగం వెల్లడించింది. సింగరేణి సంస్థలు ఈనెల 24 నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన అనంతరం డిసెంబర్ 1 నుండి వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొంటూ శనివారం సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి అధికారుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు ఎండి నజీర్ ఆర్ చంద్రశేఖర రావు, మీర్జా యాసిన్ బేగ్, డాక్టర్ తిలక్ రవీందర్ రెడ్డి, అబ్దుల్ మన్నన, నితిన్ కుమార్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

**చిట్యాల, నవంబర్ 8 ప్రభాతవార్త:**



మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన బోనగిరి కేతమ్మ అనారోగ్యముతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆమె పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, బి ఆర్ఎస్ నాయకులు తిరునహరి వెంకటేశ్వర్లు, మహమ్మద్ ఫక్రుద్దీన్, తదితరులు ఉన్నారు.

## జిల్లా యూత్ అధ్యక్షులుగా విజయ్

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులుగా మద్దెల విజయ్ ను నియమించి నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన మద్దెల విజయ్ గత కొంతకాలంగా జిల్లా కమిటీలో చురుకుగా పాల్గొంటున్న రాష్ట్ర జిల్లా కమిటీల ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.

## జాగృతి నాయకులు మాడ హరీష్ రెడ్డి తండ్రిని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**



తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి శుక్రవారం అనారోగ్యం తో హన్మకొండ లోని అజరా హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా లో జనం బాట కార్యక్రమం లో ఉన్నా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితకి విషయం తెలియటంతో శనివారం ఉదయం అజరా హాస్పిటల్ కి చేరుకొని మాడ హరీష్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ని పరామర్శించి అనంతం డాక్టర్స్ తో మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**

సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కేటీకే ఓసిపి 3మేనేజర్ తాళ్ల మధుసూదన్ ను భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మధుసూదన్ కేటీకేఓసి 3 కి చాలా సేవ చేశారని, ఉత్పత్తి ఉత్పాదకతలను చాలా వరకు మెరుగు చేశారని, ఆయన లేని లోటు సింగరేణి భూపాలపల్లి ఏరియాకు కలుగుతుందని జిఎం పేర్కొన్నారు. భూగర్భ గనులలో భూపాలపల్లి ఏరియా లో నే కేటీకే ఓసిపి 3 ని ముందు వరసలో నిలబెట్టడంలో మధుసూదన్ వల్లనే సాధ్యమైనదని, సేఫ్టీ వీక్ లను గని ఆవరణలోఘనంగా నిర్వహించే వారని, ఉద్యోగులను ఉత్పత్తి ఉత్పాదకతల పై ఉత్తేజ పరిచేవారని తెలియజేశారు . ఉద్యోగికి బదిలీ అనేది సహజమని ఎక్కడికి వెళ్లినా సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఏజీఎం ఎస్ జోతి, రవికుమార్, డీజీఎం పి.రాజేశ్వర్ , ఏరియా స్టోర్స్. రాజబాబు, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్చేస్ ఆఫీసర్, ప్రదీప్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, గుండు రాజు పాల్గొన్నారు.



## చిట్యాల లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల, నవంబర్ 8 ప్రభాతవార్త :**



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సివిల్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి తెలిపారు. మంజూరు నగర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ వద్ద కొత్త ట్రాన్స్ఫార్మర్ పనులు చేయడంతో పాటు, 11 కె.వి లైన్ లో చెట్ల కొమ్మలు ఆదివారం తొలగించడం జరుగుతుందన్నారు. దీంతో వెంకటేశ్వర్ కాలనీ, కలెక్టర్ ఆఫీస్, వెంగళరావు వెంచర్, కపిల్ హోమ్, జిఎంఆర్ వెంచర్, బీసీ కాలనీ, కుందూరు పల్లి, మాధవరావుపల్లి ప్రాంతాలలో ఉదయం 8:30 గంటల నుండి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గిరిజన, దళితుల మధ్య గొడవలు సృష్టించొద్దు

**-ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య**



బయ్యారం,నవంబర్8,(ప్రభాతవార్త): ఏజెన్సీలో అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉంటున్న గిరిజన, దళితుల మధ్య గొడవలు సృష్టించొద్దని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ బయ్యారం మండల కమిటీ అంటూ గిరిజన సామాజిక వర్గానికి చెందిన రవిరాథోడ్ అనే వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మండల యంత్రాంగం అంటే అన్ని కులాల వారు పనిచేస్తారని, తప్పిదాలు ఉంటే ప్రశ్నించడంలో తప్పులేదని దానికి కులరంగు పూయడం సరికాదన్నారు. సేవాలాల్ సేన జిల్లా నాయకులు భూక్య రవి మాట్లాడుతూ విమర్శలు హుందాగా ఉండాలని, ఏజాతి బిడ్డలను కించపరిచే విధంగా ఉండకూడదని జాతిబిడ్డపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మురళీకృష్ణ, జర్పుల శ్రీను, లక్ష్మణ్, నరేష్, అజ్మీర సునీల్, దేవుజీ, సతీష్, వీరన్న, భారతిబాయి, మహేష్, అజయ్, రాజశేఖర్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సీఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరస్వామి



బయ్యారం,నవంబర్8,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గార్ల,నవంబర్8,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తొలి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య, జాతీయ శ్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, గుండా వెంకటరెడ్డి, వెంకటలాల్ కేక్ కట్‌చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప నేత రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఎన్ని అడ్డంకులు ఉన్నా ఇచ్చిన హామిలను అమలు చేస్తున్న గొప్ప నేత రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ వేడుకల్లో పళ్ల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాము, యాకుబ్‌పాషా, హత్తిరాం, రవినాయక్, సర్వేష్, జెన్నయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, జాని, మోహన్ నాయక్, రాకేష్, భీముడు, దుర్గారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో విశ్వక్సేవ యాగశాల ప్రవేశం

గార్ల,నవంబర్8,(ప్రభాతవార్త): మండలపరిధిలోని సీతంపేట గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, సన్నాయి మేళతాళాల నడుమ విశ్వక్సేవ యాగశాల ప్రవేశం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వద్ద విగ్రహదాత, సీతంపేట గ్రామవాసి ఊరుగొండ శ్రీనివాసరావు-విజయశ్రీ దంపతులు యాగశాలలో కూర్చొని వేదపండితులు తిరునగిరి యాదగిరి స్వామి బృందంలో విశ్వక్సేవ పూజ, యాగశాల ప్రవేశం, ద్వారాతోరణం, ధ్వజ కుంభారాధన, అరణి మదనం, అగ్నిప్రతిష్ట, మూర్తి కుంభస్థాపణ, మూలమంత్ర హోమం, విగ్రహాల ఊరేగింపు నివేదన మంగల నిరాజనం మంత్రపుష్పం భక్తిగా నిర్వహించారు. సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం మూల మంత్ర హోమం మృతిక స్థవణం, నవకళశ స్నపనం నిర్వహించారు. రామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ స్వామిల వివిధ రకాల వేషాధారణ, మహిళల కోలాటాలు, డిజే భక్తిపాటలు, గ్రామస్థులు జైశ్రీరాం.. జైశ్రీరాం.. నామస్మరణలతో మారుమోగగా గ్రామంలో విగ్రహాలను శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు అత్యధికంగా పాల్గొన్నారు.



## న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా అనిత

మహబూబాబాద్ టౌన్,నవంబర్8,(ప్రభాతవార్త):



న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్య అనితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిఎస్ సిపిఎస్సి రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ అధ్యక్షత వహించగా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొలెపల్లి శ్రీనివాస్, కోశాధికారి వీరునాయక్, అసిసోయేట్ అధ్యక్షులు అహ్మద్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పూసా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు టికే స్వరూప రాణి, గడ్డం శివకుమార్, ఈసీ రవీందర్, కళ్యాణ్, మల్లయ్య, ఖాజామైనుద్దీన్, వెంకట్ రాజేందర్, నాలుగోతరగతి ఉద్యోగులు అబ్దుల్ సత్తార్, ప్రదీప్, సాయి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముబిన్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నెల 25న జరిగే దేశవ్యాప్త సిపిఎస్ ఉద్యోగుల సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని పిలుపునిచ్చారు.

## విద్యార్థి దశ నుండే సమాజంపై అవగాహన కలిగిఉండాలి

మహబూబాబాద్ టౌన్,నవంబర్8,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే సమాజంపై అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కెజిబివి పాఠశాలలో సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో సీఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు మంచి ఆత్మవిశ్వాసం కలిగి ఉన్నత చదువులు చదివి గొప్పస్థాయికి రావాలని, ఇతర వ్యామోహాలకు లోనై జీవితాలు వృదా చేసుకోవద్దని సూచించారు. ఇటీవల కాలంలో విద్యార్థులు సైతం ఎక్కువగా సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇంట్లోని తల్లిదండ్రులకు, పెద్దలకు ఇట్టి నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరానికి గురైన వారు వెంటనే 1930నెంబర్‌కి ఫోన్ చేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్.కే అద్వానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుమ్మల శ్రీనివాస్

బయ్యారం,నవంబర్8,(ప్రభాతవార్త): భారతీయ జనతాపార్టీ కురువృద్ధులు, మాజీ కేంద్రమంత్రి లాల్ కృష్ణ అద్వాని శనివారం 98వ పుట్టినరోజు జరుపుకుంటున్నందున బిజెపి మండలపార్టీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సాదికారత, మన సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించడం కోసం అద్వాని చేసిన అనేక ప్రయత్నాలకు దేశం ఆయనకు రుణపడి ఉంటుందని పెర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## విహెచ్‌పిఎస్ బయ్యారం మండల కమిటీ ఎన్నిక

బయ్యారం,నవంబర్8,(ప్రభాతవార్త):



వికలాంగుల హక్కుల పోరాట సమితి బయ్యారం మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విహెచ్‌పిఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా చామకూర రాంబాబు, ఉపాధ్యక్షులుగా వర్రె లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ వినోద్‌కుమార్, అధికార ప్రతినిధిగా గోపాల్, కార్యదర్శిగా మాధవి, కోశాధికారిగా సైదాబి, కార్యవర్గ సభ్యులుగా కళ్యాణిని ఎన్నుకున్నారు. బైగల్ల సహదేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.డి పాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగొల వెంకన్నగౌడ్‌లు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు సిజే గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఈ నెల 17న ఛలో ఢిల్లీకి పిలుపునివ్వడం జరిగిందని అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, కందిపాటి బిక్షపతి, నాగరాజు, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీను, సంపత్, సుధాకర్, రాములు, భారతి, సైదులు, బాలు, వీరస్వామి, దేవదాసు, సైదమ్మ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలసిన మాజీ ఎంపిపి

గార్ల,నవంబర్8,(ప్రభాతవార్త):



గార్ల మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి.సాయికుమార్ ను శనివారం మాజీ ఎంపిపి మాలోతు వెంకట్‌లాల్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడడంలో తమవంతుగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌పాషా, బిక్షపతి, శ్రీనివాస్, మోహన్ తదితరులు ఉన్నారు.

## మండల గూడెం గ్రామ అభివృద్ధికి సహకరించాలి..

### ఎమ్మెల్యే కాడియంశ్రీహరి ని కలిసిన గ్రామస్తులు

రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం వారి



నివాసంలో రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ ,, నాగభూషణ్ , బొల్లా కుమార్,పరిసే రఘుపతి, పరిసె గట్టయ్య, ఉడుత రాజు, పిట్టల వెంకటేష్, డి .గణేష్, ముప్పిడి లక్ష్మణ్, బత్తిని రాజు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తరిగొప్పుల, నవంబర్ 8 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ అధ్యక్షుడు పండుగ



కనకయ్య ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచ పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు యాదగిరి



మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ప్రజాశీర్వాదంతో ముఖ్యమంత్రి నిండా నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ప్రొఫెసర్ నరసింహారెడ్డి కి ఐపీజీఏ ఫెలోషిప్ అవార్డు

ఎడ్యుకేషన్ కేయు, నవంబర్ 8 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ వై. నరసింహ రెడ్డి ప్రతిష్ఠాత్మకమైన"ఐపీ జి ఏ ఫెలోషిప్ అవార్డు - 2025" కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం శనివారం



లక్నోలోని బాబా సాహెబ్ భీం రావు అంబేద్కర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ 37వ వార్షిక సమావేశంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ అరుణ్ గార్గ్, ఇతర ప్రముఖులు ప్రొఫెసర్ నరసింహ రెడ్డి కి జ్ఞాపిక, సర్టిఫికేట్ శాలువా అందజేసి సత్కరించారు. ఫార్మసీ రంగంలో విశిష్ట సేవలు అందించినఐపీ జి ఏ సభ్యులకు, నిర్దిష్ట ప్రమాణాలతో ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు ఈ ఫెలోషిప్ అవార్డు అందజేస్తారని ప్రొఫెసర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ రెడ్డి కి కేయు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## సన్నబియ్యం పథకంతో...

### పేదల కడుపునింపుతున్న అన్నధాత రేవంత్‌రెడ్డి

### ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మధిన వేడుక

నెల్లికుదురు,నవంబర్ 8, ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రజాప్రభుత్వంలో సన్నబియ్యం పథకాన్ని అములు చేస్తూ,సన్నబియ్యంతో పేదల కడుపునింపుతున్న అన్నధాత సిఎం రేవంత్‌రెడ్డి అని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు.శనివార మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి జన్మధిన వేడకను మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై సిఎం జన్మధిన కేక్‌ను కట్‌చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం,అస్పత్రిలో రోగులకు పండ్లను పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రప్రజల పేదల పెన్నిదిగా ప్రజల హృదయాల్లో కలకాలం గుర్తుండే జననేత సిఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు.నేడు నంవబర్ 8న సిఎం రేవంత్‌రెడ్డి జన్మధిన వేడుకను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఈలాంటి జన్మధిన వేడుకలు ఎన్నో జరుపుకుంటూ పేదల పెన్నిదిగా నిలువాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,నెల్లికుదురు గ్రామశాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య,నాయకులు వలబోజు వెంకటే శ్వర్లు,శ్రీపాల్‌రెడ్డి,గోగుల మల్లయ్య,ఇట్టే దేవెందర్‌రెడ్డి,పులి వెంకన్న,వెన్నం క్రాంతి, పెరుమాండ్ల జగన్,యలాద్రీ,ఆకుల కొంరయ్య, రవి,బండపల్లి క్రిష్ణ,వెంకటేష్, అనీల్,లింగ్య,అశోక్,ఎచ్ రవి,ఎచ్ అలివేలు, ప్రశాంత్,అఫ్రోజ్,బాలాజీ నాయక్,కిషన్‌నాయక్,మయ్య వెంకన్నలతోపాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ..

రఘునాథపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రేడ్డి, మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, పేర్నే రవి కురుమ, గొరిగే రవి, లోనే శ్రవణ్, కడారి రవి, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నర్సింహులపేట విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

నర్సింహులపేట,నవంబర్08 ప్రభాతవార్త

నర్సింహులపేట మండలంలోని పెద్దనాగరం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈ పాండు నాయక్ మాట్లాడుతూ.. రైతులు కెపాసిటర్ లు



ఉపయోగించుకోవాలని,విద్యుత్తును పొదుపు చేయడంతో పాటు హై వోల్టేజ్ లో,వోల్టేజ్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నామని తెలిపారు.రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ లైన్ల కింద ఎత్తుగా ఉండే చెట్లను పెంచడం వల్ల గాలి తుఫాన్ లు వచ్చినప్పుడు తోటి రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోతే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని,మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని,ఎటువంటి అంతరాయం కలిగినా మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. రైతులు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్,లైన్ మెన్ లింగయ్య,ఏ ఎల్ ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## సన్నబియ్యం పథకంతో...

### పేదల కడుపునింపుతున్న అన్నధాత రేవంత్‌రెడ్డి

### ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మధిన వేడుక

నెల్లికుదురు,నవంబర్ 8, ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రజాప్రభుత్వంలో సన్నబియ్యం పథకాన్ని అములు చేస్తూ,సన్నబియ్యంతో పేదల కడుపునింపుతున్న అన్నధాత సిఎం రేవంత్‌రెడ్డి అని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు.శనివార మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి జన్మధిన వేడకను మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై సిఎం జన్మధిన కేక్‌ను కట్‌చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం,అస్పత్రిలో రోగులకు పండ్లను పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రప్రజల పేదల పెన్నిదిగా ప్రజల హృదయాల్లో కలకాలం గుర్తుండే జననేత సిఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు.నేడు నంవబర్ 8న సిఎం రేవంత్‌రెడ్డి జన్మధిన వేడుకను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఈలాంటి జన్మధిన వేడుకలు ఎన్నో జరుపుకుంటూ పేదల పెన్నిదిగా నిలువాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,నెల్లికుదురు గ్రామశాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య,నాయకులు వలబోజు వెంకట ేశ్వర్లు, శ్రీపాల్‌రెడ్డి,గోగుల మల్లయ్య,ఇట్టే దేవెందర్‌రెడ్డి,పులి వెంకన్న,వెన్నం క్రాంతి,పెరుమాండ్ల జగన్,యలాద్రీ,ఆకుల కొంరయ్య,రవి,బండపల్లి క్రిష్ణ,వెంకటేష్,అనీల్,లింగ్య,అశోక్,ఎచ్ రవి,ఎచ్ అలివేలు ,ప్రశాంత్, అఫ్రోజ్,బాలాజీ నాయక్,కిషన్‌నాయక్,మయ్య వెంకన్నలతోపాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సాయిబాబా గుడి కట్టి పదిహేనేళ్లు నేడు వార్షికోత్సవానికి ఏర్పాట్లు

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

ఒకప్పుడు స్థానికంగా పని చేసిన ఇద్దరు పోలీసు అధికారుల మదిలో మెదిలిన ఆలోచన ఆచరణరూపం దాల్చి గూడూరులో షిరిడి సాయిబాబా గుడి నిర్మాణానికి పునాది వేసింది. ఎందరో సాయి భక్తులు వారి స్థాయికి తగినట్టు అందించిన సహాయ సహకారాలతో మూడేళ్ల పాటు శ్రమించిన తర్వాత సాయిబాబా గుడి రూపుదాల్చింది. ఆ తర్వాత భక్తుల సహకారంతోనే షిరిడి సాయినాధుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కూడా జరిగింది. ఇది జరిగి ఇప్పటికి పదిహేను వసంతాలు పూర్తి చేసుకుంది. షిరిడి నాధుని విగ్రహ ప్రతిష్ట తర్వాత గుడిలో నిత్య పూజలు ప్రారంభం కాగా ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం రోజు, వార్షికోత్సవం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, విశిష్ట దర్శనాలు సాయి భక్తులకు అందిస్తున్నారు. సాయిబాబా గుడి నిర్మాణం, విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగి 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి





అడుగుపెడుతున్న క్రమంలో ఈనెల 8న (ప్రతి యేటా కార్తీక బహుళ చవితినాడు) ఆదివారం నాడు వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించేందుకు సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. కరపత్రాలు, మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా ఆదివారం వేకువజాము నుండే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభించి 6 గంటలకు కాగడ హారతి, ఆ తర్వాత ఉదయం 11.30 గంటల వరకు సాయిబాబా విగ్రహానికి భక్తులతో పాలాభిషేకం కొనసాగిస్తారు. ఈ తంతు పూర్తయిన తర్వాత బాబా విగ్రహాన్ని ప్రత్యేక దుస్తులు, పూలమాలలతో అలంకరించి భక్తులకు విశిష్ట దర్శనం కల్పిస్తారు. అనంతరం మధ్యాహ్న హారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టి అదేరోజు సాయంత్రం 6 గంటలకు ధూప హారతి, 8 గంటలకు శేషహారతితో కార్యక్రమాలు ముగిస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మధ్యాహ్న వేళ కమిటీ అధ్యక్షుడు ఏపూరు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల కొరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలో సాయి భక్తులు పెద్దెత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కబడ్డీ రాష్ట్ర స్థాయికి హర్షిత

*కొత్తగూడ, నవంబర్ 8, ప్రభాతవార్త*

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పోగుల్లపల్లి పాఠశాల పదవ తరగతి విద్యార్థిని రెడ్డబోయిన హర్షిత తన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది . ఈ పోటీలు ఈనెల 10 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకలో జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిహెచ్ విష్ణువర్ధన్ రావు విద్యార్థిని ప్రతిభను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్, ఎం సుమన్, డి. సుధాకర్ ,ఎం రాజ్ కుమార్, ఎండి పాషా మియా వి.నరసయ్య, ఓ.సాంబయ్య, ఏ .వసంత, జమ్మేలాల్, బి. శ్రీలత, వి .మాధవి, వి .మదన్మోహన్ పాల్గొన్నారు.



## విలేకరి ఇంట విషాదం రోడ్డు ప్రమాదంలో కుమారుడు మృతి

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

తమ సమీప బంధువు ఇంట్లో వివాహ వేడుకకు వెళ్లి సరదాగా గడిపిన ఆనందం ఆ విలేకరి ఇంట ఎంతసేపు నిలవలేదు. అప్పటివరకు తమతో సంబురంగా, ఉత్సాహంగా గడిపిన చేతికంది వచ్చిన చెట్టంత కొడుకు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇలా బయటికి వెళ్లాడో లేదో అలా కొద్ది సమయంలోనే విగతజీవిగా మారిన తమవాడిని చూసిన విలేకరి కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరుకు చెందిన వెలుగు దినపత్రిక విలేకరి, బిగ్ సి సెల్‌పాయింట్ యజమాని ఎస్‌కె యాకుబ్‌కు కుమారుడు సోహెల్, కూతుళ్లు సోని, నజ్రత్ ఉన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సోహెల్ స్వయంఉపాధి కోసం స్వంతంగా ఓ ప్రాజెక్టు పెట్టుకునేందుకు గత కొన్ని రోజులుగా ప్రయత్నిస్తూ ఆ పనులకు శ్రీకారం చుట్టాడు. కాగా రెండు రోజుల క్రితం పర్వతగిరి మండలం గవిచర్లలో తమ సమీప బంధువు ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు యాకుబ్ కుటుంబమంతా తరలి వెళ్లింది. అక్కడ వివాహ వేడుకలో ఆనందంగా పాల్గొని శుక్రవారం రాత్రి అక్కడే ఉండి శనివారం ఇంటికి తిరిగివద్దామనుకున్నారు. అయితే తాను ఇంటికి వెళతానని అదే రాత్రి తమ కారులో ఒంటరిగా బయలు దేరిన సోహెల్ (24) మార్గమధ్యంలోని ఏనుగల్లు శివారులో ఎలాజరిగిందో తెలియని రోడ్డు ప్రమాదంలో కారు చెట్టుకు ఢీకొట్టి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సోహెల్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో విలేకరి యాకుబ్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. వరంగల్ ఎంజిఎం మార్చురిలో శనివారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సోహెల్ మృతదేహాన్ని గూడూరుకు తరలించారు. స్థానిక బంధుమిత్రులు, పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు సోహెల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న యాకుబ్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందరి కన్నీటి వీడ్కోలు మధ్య అదేరోజు సాయంత్రం సోహెల్ అంత్యక్రియలు నిర్వహించారు.



## అమరుల త్యాగమే పేదలకు భూముల పంపిణీ

*కొత్తగూడ, నవంబర్ 8, ప్రభాత వార్త*

అమరవీరుల త్యాగాల ఫలితంగానే భూములు సాధించుకొని పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనం ఆవరణలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. డివిజన్ నాయకుడు ఇడంపాక శ్రీశైలం అధ్యక్షతన కామ్రేడ్ కృష్ణ స్మారక బహిరంగ సభను నిర్వహించగా సభకు ముందు మండల కేంద్రంలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించి అమరవీరులకు మోనం పాటించి పాలడుగు కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని, దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తూ లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు సాధించి పెట్టిందని అన్నారు. నేటి పాలకులు దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నారని, ఆ సంపదతో ప్రపంచ కుబేరులుగా మారి రాజకీయ వ్యవస్థను శాసిస్తున్నారని ఇలా సంపాదనదోపిడీ చేస్తున్న వీరిని ప్రశ్నిస్తున్న వారి పై నిర్బంధం విధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో పసి పాపలను కూడా వదలకుండా హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలా వేలాది మంది అమరవీరులు తమ వేడి నెత్తురు చిందించారని, చంద్రపుల్లారెడ్డి నుండి మొదలుకొని రామ నర్సయ్య , నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, దొరన్న, ఎల్లన్న, గణేషన్న,లింగన్న లాంటి ఎందరో అమరవీరులు ఈ సమాజ మార్పు కొరకు తమ ప్రాణాలను త్యాగం చేశారని కీర్తించారు. వారి ఆశయ సాధన కోసం పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ సంస్మరణ సభలో ఎన్ డి నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, బూర్క వెంకటయ్య, గుజ్జు దేవేందర్, బూర్కా బుచ్చి రాములు, సువర్ణపాక పుల్లక్క, వజ్జా సమ్మక్క, ఆగబోయిన నర్సక్క, తాళ్లపల్లి ప్రభాకర్, గుగ్గిళ్ళ వెంకన్న, గజ్జి సోమయ్య, గట్టి సురేందర్, జక్కుల సమ్మయ్య, మంగమ్మ, పుల్లన్న, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాల్గొన్నారు.




## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేసారు. గూడూరులో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి వెన్నముక అని చెపుతూనే రైతులను పాలకులు పట్టించుకోవడం లేదని, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని దుయ్యబట్టారు. పరస్పర ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు గాను ఎకరానికి రూ.30 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.35 వేలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేసారు. జాతీయ విపత్తు కింద రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతులకు యుద్ధప్రాతిపదికన నష్టపరిహార చెల్లింపులు చేపట్టకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంట నష్ట సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగి పనిచేయవద్దన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయశాఖ చెప్పిన పంట నష్టం వివరాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. తుఫాను కారణంగా ఉపాధి కోల్పోయిన వ్యవసాయకూలీలను ఆదుకోవా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు ఉమ్మగాని సత్యం, ఈరెల్లి కొమురయ్య, ముయ్యబోయిన భద్రక్క, పెదకాసు కొమురమల్లు, బుడిగె వెంకటయ్య, నేల వెంకటయ్య, వీరమల్లు పాల్గొన్నారు.



## బీసీ దీక్షకు మద్దతుగా బైకు ర్యాలీ

*కొత్తగూడ, నవంబర్ 8, ప్రభాతవార్త*

బీసీలకు ఆర్థిక రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో చేపట్టిన బీసీ దీక్షకు మద్దతుగా కొత్తగూడ మండలం నుండి బీసీ నాయకులు బైకు ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు పెండ్లి రాజశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి ఈ శీతాకాల సమావేశంలోనే బిల్లు ప్రవేశపెట్టి రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు వేయికండ్ల జితేందర్, చొప్పరి కుమార్, బొల్లు రమేష్, ఆవుల రమేష్, సిర బ ో ం య న ్ కళ్యాణ్, సిర బోయిన క్రాంతి కుమార్, నరేడ్ల విజయ్ , గణేష్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**-నిర్వాహకులకు సహకరించాలని రైతులకు సూచించిన కలెక్టర్**

**-మాల్యా తండాలో పంట పొలాల సందర్శన.**



**పర్వతగిరి నవంబర్ 8 ప్రభాతవార్త**

జిల్లాలోని పర్వతగిరి మండలం ఏనుగల్లు, మాల్యా తండా చౌటపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులు సహకరించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నూర్పుటి చేసిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. హార్వెస్టర్ చేసిన తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టి ప్యాడీ క్లీనర్ ద్వారా శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు. నిర్వాహకులు రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్లు ఓపిఎంఎస్ వివరాలను వేగవంతంగా ట్యాగింగ్ చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మాల్యా తండలో పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం ఏనుగల్లు కొంకపాకలో రూర్బాన్ ప్రాజెక్టు కింద నిర్మించబడిన గోదాములను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంలో ఆమె వెంట డిఆర్డిఏ డిఆర్డిఓ రాంరెడ్డి డి ఏ ఓ,డిపిఎం డిపిఎం దాస్ ఏపిఎం రాజేర్ ఏవో ప్రశాంత్ కుమార్ సీసీలు, కొమురయ్య సుధాకర్ సాంసన్, దేవేంద్ర సీతఈ శ్రీనివాస్ జి పి ఒ లు యాకయ్య ఎల్లయ్య ఆయా గ్రామాల కొనుగోలు వివో ప్రతినిధులు కేంద్రాల ఇన్చార్జిలు నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర జ్ఞానం ద్వారానే మహిళా సంఘాలు బలోపేతం



**సంగెం, నవంబర్ 8, ప్రభాతవార్త**

అక్షర జ్ఞానం ద్వారానే మహిళా సంఘాలు బలోపేతం అవుతాయని వరంగల్ జిల్లా ఉల్లాస్ వయోజన విద్యాధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ సెర్ప్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో గల నిరక్షరాస్యుల సభ్యులను గుర్తించి అక్షరాస్యులను తీర్చిదిద్దుటకు సంఘాలలోని వీఓలకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగానే సంగెం మండల కేంద్రంలో గల శాంతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో గల సంఘాల్లోని సభ్యులలో అక్షరాస్యులు నిరక్షరాస్యుల గుర్తింపు వీవోలతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారిలో చైతన్యం తేవడం కోసమే ఉల్లాస్ వయోజన విద్య ద్వారా మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. మహిళా సంఘాల్లో ప్రతి ఒక్క సభ్యురాలు అక్షరభ్యాసం నేర్చుకోవాలని అక్షరజ్ఞానం పొందినప్పుడే ఆయా సంఘాలు బలోపేతం అవుతాయని సంఘాల్లో జరిగే నిర్లిప్తమైనటువంటి అవకతవకలు జరగకుండా నిస్పక్షపాతం లావాదేవీలు జరగాలంటే అక్షరభ్యాసం ఎంతో ఉపయోగపడుతుందని దీంతో సంఘాల్లో జరిగే అవినీతిని అరికట్టే చైతన్యం వీలుకలుగుతుందని, అప్పుడే సంఘాలు బలోపేతం అవుతూ అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తాయని ఆయన తెలిపారు. అక్షరభ్యాసం నేర్చుకోవడానికి ఎలాంటి వయసు పరిమితి లేదని ఏ వయసులో వారైనా కూడా చదువు నేర్చుకోవచ్చని దేశంలోని మారుమూల గ్రామాల్లో సైతం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిందని, దీనిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా విజయం సాధించి నిరక్ష రాస్యను నిర్మూళించి నప్పుడే మహిళా సంఘాలు సమాజానికి ఒక సంఘటిత శక్తిగా నిలబడుతాయని ఆయన వారిలో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల ప్రాజెక్టు అధికారి ఏపిఎం రాజ్‌కుమార్, డిఆర్‌డీఏ సీసీలు బొజ్జ సురేష్, రాజయ్య, కృష్ణమూర్తి, గుండేటి లవకుమార్, జీ.ఏలియా, సిబ్బంది సుజాత, మందకృష్ణ, గాయపు ఉమ, కత్తి రాధిక, వివోఏలు అంబిక, రాధిక, సిఆర్‌పి మహబూబ్‌పాషా, ఆయా గ్రామాల ఈసీ మెంబర్లు, తదితర మహిళా సంఘాల సభ్యులు తెలిపారు.

# చిరు వ్యాపారులను చిగురింప చేస్తున్న ఎర్రబెల్లి ట్రస్ట్



**సంగెం, నవంబర్ 8, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు చెందిన చిరువ్యాపారస్తులను చిగురింప చేయాలనే నేపథ్యంతోనే వారి జీవనోపాధి కోసం స్థాపించిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాల చిరు వ్యాపారులకు చేయూతనిస్తుంది. ఈ నేపథ్యంతోనే సంగెం మండల కేంద్రానికి చెందిన శంకర్ టిఫిన్ సెంటర్‌ను మండల పరిధిలోని మొండ్రాయి గ్రామంలో ఎండి.సైఫొద్దిన్ టిఫిన్ సెంటర్‌లను ఎర్రబెల్లి ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినీత్‌రావు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే సామెతను గాకుండా వారి జీవనోపాధి మనుగడ కోసం సేవా సహకారాలను అందించడం పేదల పట్ల తనకున్న తపన సహాయం చేయాలనే నిబద్ధత గల బారంతోనే ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని నిరుపేదల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే తమ ధ్యేయమని ఆయన అన్నారు. పట్టణ స్థాయిలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలనే సంకల్పంతోనే గ్రామీణ ప్రాంతాల్లో గల నిరుద్యోగులకు గాని నిరుపేదలకు చెందిన చిరు వ్యాపారాలు చేయాలనే సంకల్పం ఉన్న వారికి ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ వారు ఎదగడానికి అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల బిజెపి అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి, గీసుగొండ మండల బిజెపి అధ్యక్షులు కొంగర రవికుమార్, సంగెం మండల మాజీ ఎంపిపి కందకట్ల కళావతి నరహరి, మాజీ సర్పంచ్‌లు గుండెటి బాబు అన్నమనేని సంతోష్‌రావు, మాజీ ఎంపిటిసిలు యాదగిరి రావు, పులి వీరస్వామిగౌడ్, 15వ డివిజన్ బిజెపి నాయకులు అధ్యక్షులు బిల్ల రమేష్, బిజెపి నాయకులు రంగరాజు కృష్ణ, జీ.పవన్, నరేష్‌శర్మ, గుగులోతు అనిల్‌నాయక్, సాయి, సతీష్, వెంకన్ననాయక్, మల్లేష్‌నాయక్, రాజునాయక్, ఆర్.సారమ్మ, బీ.గోపాల్, బీ.వీరస్వామి, సంపత్, కే.రమణాచారి, ఎండి.రమేష్, లక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావును శాలువాతో సన్మానించారు.

# పారిశుద్ధ్య సిబ్బంది డ్రైవర్లకు ప్రోత్సాహకాలు

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపులో సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని హార్టికల్చర్, నీటి సరఫరాలో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగాజీ ఓ నెం.16 ప్రకారం మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జవాన్ లకు స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీ ఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. కార్మికులకు 61 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బందికి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు, దుప్పట్లు, వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నామని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే గతంలో మాదిరిగా రెండు పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు.

# అట్టహాసంగా సీఎం జన్మదిన వేడుకలు

**సంగెం, నవంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 56వ జన్మదిన వేడుకలను సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎంతో అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొని సీఎం 56వ వసంతాల వేడుకల కేక్‌ను ప్రజ్వలన చేసి హర్షధ్వనాల మధ్య కట్‌చేశారు. మండల కేంద్రంలోని ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లను, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనంద దాయకమని, ఇలాంటి ఆనంద దాయకమైన జన్మదిన వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణ, సుదీర్ఘ ఆయుష్షుతో ఆ పరమాత్ముని కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆశీస్సులతో అట్టహాసంగా మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని తెలంగాణ ప్రజానికానికి మరిన్ని సేవలు అందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్ది ముఖ్యమంత్రిగా రికార్డు సాధించి ప్రజాసేవకుడుగానే కాకుండా ప్రజా భక్తుడిగా ఘన కీర్తి పొందుతూ చరిత్ర పుటల్లో నిలిచిపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రము దొరపాలన పాలన కుటుంబంలో బందీ అయిన రాష్ట్రాన్ని ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ చేతికి కానుకగా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుగులోతు వీరన్న, మాజీ ఎంపిపి బొమ్మల కట్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జీ.కట్టయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు నర్సింహానాయక్, అచ్చ నాగరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు జీ.రవి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుగులోతు రమేష్‌నాయక్, మండల నాయకులు కాగితాల జగన్నాథచారి, గుల్లపల్లి చంద్రశేఖర్, బాషాపాక సదయ్య, సురేందర్, జున్న యకయ్య, గుండెటి రాజేష్, పెంతల ప్రతాప్‌రెడ్డి, గుండాల మొగిళి, మల్లిఖార్జున్, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

